

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఏపీ విద్యా సంస్కరణలకు ప్రపంచ గుర్తింపు

4

ప్రాణత్యాగంతో కోట్లాది తెలుగువారికి వెలుగుదారి చూపిన మహనీయుడు పొట్టి శ్రీరాములు పేరిట స్మృతివనం ఏర్పాటు మనం చేసుకున్న అదృష్టం. కాంస్య విగ్రహం, స్మృతివనం, ఆడిటోరియం ఏర్పాటుకు శక్తివంచనలేని సహకారం అందిస్తా. మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు తెలుగుజాతికి గుర్తింపు సాధించిన వ్యక్తి. గాంధీని ఫాదర్ ఆఫ్ నేషన్ అంటే.. పొట్టి శ్రీరాములుని ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అంటున్నాం. ఆ మహనీయుడిని భవిష్యత్ తరాలకు ఆవిష్కరించడం నాకు కమిట్‌మెంటే కాదు, ఒక ఎమోషన్ కూడా.

**-విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్**



5

# ఫేక్ గ్యాంగ్.. తాట తీస్తా

అన్ని విషయాల్లోనూ ఫేక్ ప్రచారం సాగిస్తోన్న వైసీపీ... రైతుకు అందించే ఎరువుల విషయంలోనూ అదేతరహా దుష్ప్రచారాన్ని సాగిస్తోంది. డ్రామాలు కడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దుష్ప్రచారం చేసే వారిని జైలుకు పంపుతాం. ఎరువుల లారీని హైజాక్ చేసే కుట్రలకు దిగజారిన ఫేక్ గ్యాంగులను వదిలిపెట్టేది లేదు. రాష్ట్రంలో కొందరు క్రిమినల్స్ ఎరువుల విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఫేక్ రాజకీయాలు చేసినా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసినా ఉపేక్షించేది లేదు. అన్ని జిల్లాల్లో ఎంతెంత స్టాక్ ఉందో... ఏయే దుకాణాల్లో ఎంత నిల్వలున్నాయనే వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే తాటతీస్తా. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేయడానికి ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.

**-సీఎం చంద్రబాబునాయుడు**



2

- రైతు ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్
- ఫేక్ ప్రచారంతో విష విత్తనాలు జల్లితే సహించను
- వైసీపీ డ్రామాలపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- ఎరువుల రవాణాను అడ్డుకుంటూ వైసీపీ డ్రామాలు
- వైసీపీ దుష్ప్రచారంతో రైతులు ఆందోళన చెందొద్దు...
- వారి రాజకీయ ఉచ్చులో పడితే.. ప్రమాదం
- సమృద్ధిగా ఎరువుల నిల్వలున్నాయి... ఇంకా వస్తున్నాయి
- మీడియా సమావేశంలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ఎరువుల సరఫరాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



3

# తెలుగుజాతి వెలుగు దీపం!

- ప్రాణత్యాగంతో తెలుగువారికి దారిచూపిన మహనీయుడు శ్రీరాములు
- స్మృతివనం ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తా
- ఇది కమిట్‌మెంటే కాదు, నాకో ఎమోషన్ కూడా
- విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి
- శంకుస్థాపనలో మంత్రి నారా లోకేశ్ పిలుపు

# బలహీన స్థానిక సంస్థలకు ఊతం

- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు

స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయంతోపాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలుంటుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.



## నెలాఖరునాటికి నల్లబర్లీ కొనుగోలు

- మంత్రి అచ్చెన్న ఆదేశం

3

## అమరావతిపై దుష్ప్రచారం

- మంత్రి నారాయణ ఆగ్రహం



8



## శరవేగంగా పోలవరం ప్రాజెక్టు

- సమీక్షలో మంత్రి నిమ్మల

8



7

## పెట్టుబడిదారులకు పూర్తి సహకారం

- ఒప్పంద సమయానికి ప్రాజెక్టులు పూర్తి
- యాక్సిస్ ఎనర్జీ, రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి గొట్టిపాటి సమీక్ష

## టెంపుల్ టౌన్స్‌లో హోమ్‌స్టేలు పెంచండి

- పర్యాటక కేంద్రాల్లో వేగంగా టెంట్ హౌస్ ప్రాజెక్టులు
- పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శనకు పురాతన తెలుగు తాళపత్ర గ్రంథాలు

4



చైతన్యరథం

# ఫేక్ గ్యాంగ్ తాట తీస్తా

- రైతు ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్
- ఫేక్ ప్రచారంతో విష విత్తనాలు జల్లితే సహించను
- వైసీపీ డ్రామాలపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- ఎరువుల రవాణాను అడ్డుకుంటూ వైసీపీ డ్రామాలు
- వైసీపీ దుష్ప్రచారంతో రైతులు ఆందోళన చెందొద్దు...
- వారి రాజకీయ ఉచ్చులో పడితే.. ప్రమాదం
- సమృద్ధిగా ఎరువుల నిల్వలున్నాయి... ఇంకా వస్తున్నాయి
- మీడియా సమావేశంలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ఎరువుల సరఫరాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



అమరావతి (చైతన్య రథం): అన్ని విషయాల్లోనూ ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ... ఎరువుల విషయంలోనూ అదేతరహా దుష్ప్రచారాన్ని సాగిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషవృక్షంలాంటి వైసీపీ చేసే దుష్ప్రచారాల్లో... మరో ఫేక్ స్టోరీయే యూరియా, ఎరువుల కొరతని చంద్రబాబు మండిపడ్డారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ, విషపు విత్తనాలను చల్లుతోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎరువుల లభ్యత.. సరఫరాపై రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలవారీగా ఎరువుల సరఫరా లెక్కలను చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఈ ఖరీఫ్ సీజనులో ఓపెనింగ్ బ్యాలెన్సుతో కలిపి 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. బుధవారంనాటికి 94,892 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇదికాకుండా గత 10 రోజుల్లో సుమారు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. వచ్చే 10 రోజుల్లో 30 వేల టన్నులు సరఫరాకు అందుబాటులోకి రానుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మరో 53 వేల టన్నుల కేటాయింపులు తెచ్చుకున్నాం. సెప్టెంబర్ 12నుంచి 30లోపు మరో లక్ష టన్నులు తెచ్చుకుంటాం. అంటే సెప్టెంబర్ నెలఖరు నాటికి 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లోకి వస్తుంది. రైతులుఆందోళన చెందవద్దు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ఎరువులను సిద్ధం చేస్తాం. వచ్చే రబీనాటికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 9.38 లక్షల టన్నులు కేటాయింపులు ఇప్పటికే చేసుకున్నాం. కలెక్టర్లు,ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్సులో మాట్లాడాను. జిల్లాల్లో అన్ని రిటైల్ షాపుల్లో, ప్రస్తుత నిల్వలు, సరఫరాపై సమీక్ష చేసుకుని అవసరం ఉన్న దగ్గరకు ఎరువులు తరలించాలని చెప్పాం. డిమాండ్ ఉన్న జిల్లాలకు మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు తరలించి రైతులకు సరఫరా చేస్తాం. పొరుగురాష్ట్రాల సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి ఎరువులు పక్కదారి పట్టకుండా చూడమని చెప్పాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఫేక్ ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు

సోషల్ మీడియాలో వివిధ అంశాలపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "డ్రామాలు అడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దుష్ప్రచారం చేసే వారిని జైలుకు పంపుతాం. యూరియా విషయంలో కృష్ణా జిల్లాలో వైసీపీకి చెందిన ఎర్రా వాసు, రామ్మూర్తి, చిలీ వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఎరువుల లారీని హైజాక్ చేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో కొందరు క్రిమినల్స్ ఎరువుల విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఫేక్ రాజకీయాలు చేసినా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసినా తీవ్ర పరిణామాలుంటాయి. అన్ని జిల్లాల్లో ఎంతెంత స్టాక్ ఉందో... ఏయే దుకాణాల్లో ఎంత నిల్వలున్నాయనే వివరాలు కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోం. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేయడానికి ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. ప్రస్తుతం రైతులు ఎక్కడెక్కడ ఎంత యూరియాను వినియోగిస్తున్నారో లెక్కలు తీసి మీడియాకు ఇస్తాం. రైతుల ముసుగులో వైసీపీ కార్యకర్తలు రాజకీయం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నా. నేరాలు ఘోరాలు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కుప్పంలో నీరిస్తే... నీళ్లులేవని ప్రచారం చేశారు. పులివెందులకు మేం నీరిస్తే... వైసీపీ వాళ్లు వెళ్లి తామే ఇచ్చినట్టుగా హారతులిచ్చారు. సోషల్ మీడియా ఉంది కదా అని తప్పుడు వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోం. స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్లు కేంద్రం నిధులిచ్చి ఆదుకుంటే.. పేటీయం బ్యాచ్ ద్వారా కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఉద్యోగుల వయో పరిమితి విషయంలో ఫేక్ జీవో సృష్టించి ఫేక్ ప్రచారం చేశారు. పేటీఎం బ్యాచ్ తప్పుడు పోస్టులు చేసి.. ఆందోళన కలిగించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే తాట తీస్తాం. కావాలని అలజడులు సృష్టిస్తే జైలుకు పంపుతాం. మొన్నటి వరకు మహిళలపైనా.. నిన్న రాజధానిపైనా.. ఇప్పుడు రైతులను తప్పుదోవ పట్టించేలా చేస్తున్నారు. ఇలాంటి వారిని ఖచ్చితంగా నియంత్రిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

## భ్రమల్లో ఉంటారు... భ్రమలు కల్పిస్తారు

"అవాస్తవాలను కూడా వాస్తవమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్ అవుట్ లెట్లే లేవు. అయినా హెరిటేజ్ దుకాణాలు ఉన్నాయంటూ విష ప్రచారం చేస్తూ... విచిత్రమైన వింతజీవుల్లా వ్యవహరిస్తున్నారు. ఊహల్లో బతికేస్తున్నారు. ఏంచెప్పినా... ప్రజలు నమ్మేస్తారని వైసీపీ అనుకుంటోంది. వాళ్లను చూస్తుంటే జాలి వేస్తుంది. విలువల్లేని వ్యక్తులు రాజకీయాల్లో ఉన్నప్పుడు... ఇలాంటి సమస్యలే వస్తాయి. వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటే... మేం వాటిని సరిచేస్తూ కూర్చోవాలా..? అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించమంటే... ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. వీరికి అసలు బుద్ధుందా..? ప్రజలిచ్చిన సీట్లతోనే ప్రతిపక్ష హోదా వస్తుంది. ఆ హోదాకు కూడా తగరనే వైసీపీకి 11 సీట్లిచ్చారు. ప్రతిపక్షం కావాలంటే అసెంబ్లీలో 18 సీట్ల సంఖ్యాబలం ఉండాలని తెలియదా..? ఓట్లేయలేదని ప్రజలపై కక్ష పెట్టుకున్నట్టు వ్యవహరిస్తున్నారు. కోడి కత్తి, గొడ్డలివేటు, గుండెపోటు, గులకరాయి డ్రామాలతో పాటు... ఎరువులిస్తున్నా ఇవ్వడం లేదని ఫేక్ డ్రామాలు ఆడుతున్నారు" అని చంద్రబాబు విమర్శించారు.

## త్వరలో రైతులతో సమావేశం

"దుష్ప్రచారంతో రెచ్చగొడుతూ... రైతులను రోడ్డున పడేస్తున్నారు. వీరి రాజకీయ ఉచ్చులో రైతులు పడొద్దు. త్వరలోనే రైతులతో సమావేశం నిర్వహిస్తాం. వాస్తవాలు వివరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు జరిగేవి. నీళ్లు లేక, పెట్టుబడి సాయం అందక, ఆదుకునే వారు లేక.. నిస్పృహతో రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక రైతులమీద ఒత్తిడి తగ్గింది. అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందిస్తున్నాం. వ్యవసాయానికి కావాల్సిన నీళ్లను సమృద్ధిగా సరఫరా చేస్తున్నాం. పంటలు పండేందుకు కావాల్సిన అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం. అందుకే రైతుల ఆత్మహత్యలు ఇప్పుడు లేవు. రైతులకు మంచి చేస్తుంటే... వైసీపీ ఓర్వలేకపోతోంది. ఏ కారణాల వల్లనైనా పంటలకు సరైన ధర లేకపోతే ప్రభుత్వం తరపున ఆదుకుంటున్నాం. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తున్నాం. వాణిజ్య పంటలకు మార్కెటింగులో ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం. తాజాగా కాఫీ పంటకు బెర్రి బోరర్ తెగులు వచ్చింది. ఇది మరింత విస్తరించకుండా చర్యలు చేపట్టాం. తెగులు సోకిన పంటను ధ్వంసం చేసి రైతులకు తగినంత పరిహారం ఇస్తున్నాం. ఈ సందర్భంగా రైతులకు ఓ విజ్ఞప్తి. తెలియక ఎక్కువ పురుగు మందులు వినియోగిస్తున్నారు. పురుగు మందుల వినియోగం ఎక్కువగా జరిగితే... మన పంటలు కొనుగోలు చేసే పరిస్థితి ఉండదు. తిండి, వాతావరణం కూడా కలుషితం అవుతుంది. ఆర్గానిక్ పంటలే రైతులకు లాభాదాయకం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**FERTILIZER STOCK PARTICULARS**

| S.No. | Districts | Requirement (MT) Total Kharif | Requirement (MT) Upto August | Sales (MT) | Transit (MT) | Present Availability (MT) |
|---|---|---|---|---|---|---|
| 1 | SKLM | 33,717 | 24,534 | 25,275 | 1,485 | 4,079 |
| 2 | VZM | 25,442 | 18,613 | 21,602 | 641 | 1,692 |
| 3 | MANYAM | 20,669 | 16,847 | 11,006 | 113 | 594 |
| 4 | ASR | 2,763 | 1,619 | 1,932 | 124 | 771 |
| 5 | VSP | 1,772 | 1,281 | 901 | 60 | 334 |
| 6 | AKP | 19,178 | 14,441 | 8,443 | 319 | 2,059 |
| 7 | KKD | 23,359 | 18,061 | 16,545 | 226 | 1,910 |
| 8 | KONASEMA | 15,513 | 12,641 | 26,674 | 124 | 1,167 |
| 9 | EG | 26,465 | 20,574 | 18,217 | 729 | 2,994 |
| 10 | WG | 20,111 | 15,409 | 29,638 | 742 | 6,063 |
| 11 | ELR | 32,054 | 24,605 | 24,920 | 1,317 | 3,353 |
| 12 | KRI | 35,929 | 25,361 | 27,677 | 973 | 2,870 |
| 13 | NTR | 24,305 | 15,356 | 25,558 | 1,706 | 3,474 |
| 14 | GNT | 21,626 | 13,367 | 27,027 | 1,409 | 5,157 |
| 15 | BPT | 21,609 | 13,198 | 20,092 | 1,499 | 6,789 |
| 16 | PLD | 24,913 | 14,060 | 29,973 | 1,880 | 9,322 |
| 17 | PKM | 15,958 | 11,685 | 15,986 | 697 | 5,931 |
| 18 | NLR | 33,054 | 30,905 | 46,644 | 261 | 3,572 |
| 19 | KUR | 51,275 | 39,515 | 36,478 | 2,190 | 8,980 |
| 20 | NDL | 44,778 | 31,981 | 40,805 | 209 | 2,228 |
| 21 | ATP | 26,840 | 20,013 | 31,954 | 252 | 2,751 |
| 22 | SATYA SAI | 14,350 | 11,211 | 10,079 | 487 | 3,345 |
| 23 | KDP | 20,538 | 15,434 | 20,012 | 1,794 | 6,433 |
| 24 | ANNAMAYYA | 17,583 | 14,127 | 11,955 | 729 | 3,982 |
| 25 | CTR | 20,106 | 15,771 | 11,738 | 64 | 2,994 |
| 26 | TPT | 28,094 | 26,390 | 28,587 | 0 | 2,048 |
| | TOTAL | 622,001 | 466,999 | 569,718 | 20,030 | 94,892 |

# బలహీన స్థానిక సంస్థలకు ఊతం

- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు
- పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన
- 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు



అమరావతి (చైతన్య రథం): స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలుంటుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

### స్థానిక సంస్థల స్వయంసమృద్ధే లక్ష్యంగా..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏమేరకు అవసరాలున్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏవిధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏవిధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలుంటుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్దఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదోననే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదేవిధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంతమేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతోపాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఆదాయాలు-బకాయిల లెక్కలు తేల్చండి: డిప్యూటీ సీఎం



2019నుంచి 2024 మధ్యకాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూలు ఎంత జరిగింది? ఇంకెంత బకాయిలు ఉన్నాయో లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

### స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్- రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయంకన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చుపెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలువంటి లక్ష్యాలున్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని పేర్కొంది.

### విద్యుత్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వం

జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్‌పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నెలాఖరకు నల్లబర్లీ కొనుగోలు

## మార్క్‌ఫెడ్, టుబాకో కంపెనీలకు మంత్రి అచ్చెన్న ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరకు నల్లబర్లీ పొగాకు కొనుగోలు పూర్తవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో వ్యవసాయ శాఖ, అనుబంద శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, పత్తి కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోలు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటువంటి అవినీతి, ఇబ్బందులు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతని



మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదేవిధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో.. ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీలు అత్యవసరంగా ఈనెల చివరిలోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు.

2025-26 రబి సీజన్‌లో నల్ల బర్లీ పొగాకును ఎవరూ పండించవద్దని పేర్కొంటూ.. ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయిూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పొగాకును పండించాలన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్నవంటి ప్రత్యామ్నాయ పంటలను వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

### ఖరీఫ్ సీజన్లో పండించే ప్రత్తి కొనుగోలుపై సీసీఐ దృష్టి సారించాలి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు జరిగిందని, దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి ఉంటుందని అంచనా వేసినట్టు మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్లో పండినటువంటి పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# టెంపుల్ టౌన్స్‌లో హోమ్‌స్టేలు పెంచండి

- పర్యాటక కేంద్రాల్లో వేగంగా టెంట్ హౌస్ ప్రాజెక్టులు
- పర్యాటక బ్రాండింగ్‌కు అరకు కాఫీ, కూచిపూడి, ఎర్రచందనం ఉత్పత్తులు, చేనేత
- రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రాజెక్టులు
- పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శనకు పురాతన తెలుగు తాళపత్ర గ్రంథాలు



అమరావతి (చైతన్య రథం): టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా తిరుపతితోపాటు ఇతర ప్రముఖ దేవాలయాల పట్టణాల్లో వీటిపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కోనసీమలో గ్రామీణ వాతావరణం అనుభూతి చెందేలా హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఎన్‌ఆర్‌ఐలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ హోమ్ స్టేలన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్షించారు. విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి, అనంతపురం, కర్నూలు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో నిరంతరం ఏదోక టూరిజం ఈవెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం గదుల నిర్మాణం, నూతన ప్రాజెక్టులు, పర్యాటక ఉత్సవాల నిర్వహణవంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. నిర్దేశించిన గడువులోగా వేర్వేరు పర్యాటక ప్రాంతాల్లో బసకోసం హోటల్ గదులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 మార్చినాటికి రాష్ట్రంలో 10 వేల గదులు అందుబాటులోకి రావాలన్నారు. అలాగే 2029నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని కూడా చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక ప్రాంతాలు, టౌన్ షిప్‌లతోపాటు పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సీఎం చెప్పారు. కొండపల్లి ఖిల్లా లాంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేలా ప్రయివేటు భాగస్వాములను గుర్తించాలన్నారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతోపాటు, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖలో డాల్ఫిన్ షోవంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### ఆకర్షణీయ బీచ్ ఫ్రంట్‌లను అభివృద్ధి చేయండి

వివిధ పథకాల కింద రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద బొర్రా గుహలు, అరకు, లంబసింగిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సూర్యలంక బీచ్ ఎక్స్‌పీరియన్స్ ప్రాజెక్టు పనులను రూ.97 కోట్లతో చేపట్టామని.. 2026 జూన్‌నాటికి ఈ ప్రాజెక్టు సిద్ధమవుతుందని అధికారులు వెల్లడించారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపైనా సీఎం ఆరా తీశారు. గండికోట టెంట్ సిటీని వేగంగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తైడ, అరకు, గండికోట, సూర్యలంక, బ్రిడ్జిలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్‌సిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద హేవ్ లాక్ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టును పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్‌గా చేపట్టేలా ప్రాజెక్టులను తీసుకువచ్చే అంశంమీద దృష్టి సారించాలని సూచించారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఆకర్షణీయమైన బీచ్ ఫ్రంట్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హెలీ, సీప్లేన్ టూరిజానికి సంబంధించి విజయవాడ–శ్రీశైలం, గండికోట–బెంగుళూరు, విశాఖ–అరకులాంటి కొత్త మార్గాలను కూడా గుర్తించాలని స్పష్టం చేశారు. కోనసీమలో కాటేజ్ లైఫ్, విలేజ్ లైఫ్ వచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. సీ క్రూజ్ ప్రాజెక్టులతోపాటు రివర్ క్రూయిజ్‌ను కూడా ప్రోత్సహించాలన్నారు. మరోవైపు విజయవాడలో దసరా ఉత్సవాలను మైసూరు ఉత్సవాల తరహాలోనే నిర్వహించేందుకు ప్రణాళిక చేసినట్టు అధికారులు తెలిపారు. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ విజయవాడలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే వేర్వేరు ఈవెంట్ల సమయంలో ఆయా పట్టణాలు, నగరాల్లో విద్యుత్ దీపాలంకరణతో పండుగ శోభ వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు. అలాగే సంప్రదాయ వంటకాలను కూడా ప్రోత్సహించేలా చూడాలని పేర్కొన్నారు. ఈవెంట్ల సమయంలో నగరాలు, పట్టణ ప్రాంతాలను పరిశు భ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతిలాంటి నగరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

### పర్యాటకంలో అరకు కాఫీ, కూచిపూడి, ఎర్రచందనం ఉత్పత్తుల బ్రాండింగ్

పర్యాట రంగానికి మరింత శోభ తెచ్చేలా అదనపు ఆకర్షణలు జోడించటంతోపాటు, స్థానికంగా ఉన్న ఉత్పత్తులను కూడా బ్రాండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అన్ని పర్యాటక ప్రాంతాలు, ప్రత్యేకంగా నిర్వహించే ఈవెంట్లలోనూ అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయటంతోపాటు అరుదైన ఎర్రచందనం బొమ్మలు, ఫర్నిచర్‌లాంటి ఉత్పత్తులను కూడా ప్రదర్శించాలన్నారు. అలాగే మన సంప్రదాయ నృత్య కళ కూచిపూడి, మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరిలాంటి చేనేత క్లస్టర్లలో ఉత్పత్తయ్యే వస్త్రాలు, సేంద్రీయ ఉత్పత్తులకు కూడా బ్రాండింగ్ వచ్చేలా చేయాలన్నారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి ముందస్తుగా కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహిద్దామని మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సీఎం అంగీకరించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యలంకలో ఫెస్టివల్ నిర్వహించవచ్చని సీఎం సూచించారు. పర్యాటకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక చిన్న సంఘటన జరిగినా మొత్తం పర్యాటకరంగం దెబ్బతింటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. శాంతిభద్రతలు, భద్రతతోపాటు పర్యాటకులపట్ల మర్యాదగా ప్రవర్తించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శించేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరు పురాతన తెలుగు తాళ పత్ర గ్రంథాలను సీఎం పరిశీలించారు. ఈ సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్ వర్చువల్‌గా, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏపీ విద్యా సంస్కరణలకు ప్రపంచ గుర్తింపు



- పీఏఎల్ అమలులో దేశంలోనే ప్రథమం
- విద్యార్థుల అభ్యసన స్థాయి పెరిగింది
- లోకేష్‌తో భేటీలో నోబెల్ గ్రహీత మైఖేల్ క్రెమర్
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసలు

అమరావతి(చైతన్యరథం): ఏపీ విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేప ట్టిన సంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త, యూనివర్సిటీ ఆఫ్ చికాగో ప్రొఫెసర్ మైఖేల్ క్రెమర్ ప్రశంసించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన సమావేశ మయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో బృందం నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ సామర్థ్యం పెరిగిందని వివరించారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పీఏఎల్) కార్యక్రమాన్ని ఉపయోగించిన విద్యార్థులు కేవలం 17 నెలల్లోనే పీఏఎల్ లేని పాఠశాలల విద్యార్థుల కంటే 2.25 రెట్లు అభ్యసన పురోగతిని సాధించారని వివరించారు. అన్ని తరగతుల విద్యార్థు ల్లో ముఖ్యంగా చిన్న తరగతుల విద్యార్థులలో ఈ పురోగతి స్పష్టం గా కనిపించిందని గణాంకాలతో సహా తెలిపారు. పీఏఎల్ విని యోగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉండి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఇటీవల గుజ రాత్ సమగ్రశిక్ష బృందం ఏపీలో పర్యటించి పీఏఎల్ అమలు తీరు సత్ఫలితాలు ఇస్తోందని, తమ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని చెప్పిన అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 2018లో 60 పాఠశాలల్లో ప్రారంభమైన పీఏఎల్ కార్యక్రమం, ప్రస్తుతం 26 జిల్లాల్లోని 1,224 పాఠశాలలకు విస్తరించి 3.25 లక్షల మందికి పైగా విద్యార్థులకు చేరువైందన్నారు. పీఏఎల్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్(సీఎస్ఎఫ్) సహకా రంతో అమలవుతుండగా కన్వే జీనియస్ టెక్నాలజీ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.



## 'మధ్యాహ్న భోజనం' వాహనాలపై పసుపు రంగు వద్దు

**- లోకేశ్ ఆదేశం**

అమరావతి (చైతన్య రథం): విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. నిన్న కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకే దిన్నె హైస్కూల్లో అధునాతన అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్తో పాటు, సమీప పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తరలించే వాహనాలను మంత్రి ప్రారంభించారు. వాహనాలపై పసుపు రంగు ఉండటాన్ని గమనించిన లోకేశ్.. వెంటనే ఆ రంగు మార్చాలని కలెక్టర్‌కు సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ కలర్ కోడ్ అయిన గ్రీన్, బ్రౌన్, రెడ్ కలర్స్ వాడాలని సూచించారు.

# తెలుగుజాతి వెలుగు దీపం!

- ప్రాణత్యాగంతో తెలుగువారికి దారిచూపిన మహనీయుడు శ్రీరాములు
- పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తా
- విగ్రహం ఏర్పాటు కమిట్‌మెంటే కాదు, నాకో ఎమోషన్ కూడా
- విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అనుకున్నది సాధించాలి
- అమరావతిలో కాంస్య విగ్రహం, స్మృతివనం, ఆడిటోరియం నిర్మాణం
- శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పిలుపు





అమరావతి (చైతన్య రథం): తన ప్రాణత్యాగంతో కోట్లాది తెలుగువారికి దారిచూపిన వ్యక్తి పొట్టి శ్రీరాములని, అలాంటి మహనీయుని పేరిట స్మృతి వనం ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తానని విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతిలోని తుళ్లూరు–పెదపరిమి మధ్య ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల విస్తీర్ణంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతోపాటు ఆడిటోరియం, స్మృతివనం నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి.. పొట్టి శ్రీరాములుపై రూపొందించిన ఏవీని వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ‘వాసవీమాతాకి జై. మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు తెలుగుజాతికి గుర్తింపు సాధించిన వ్యక్తి. గాంధీని ఫాదర్ ఆఫ్ నేషన్ అంటే.. పొట్టి శ్రీరాములుని ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అంటారు. కొన్ని దీపాలు వెలుగునిస్తాయి. కొన్ని దీపాలు దారి చూపిస్తాయి. ప్రాణత్యాగంతో కోట్లాది తెలుగు ప్రజలకు దారి చూపించిన దీపం పొట్టి శ్రీరాములు. ఈ రోజు ఆయన 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకున్నాం. విగ్రహంతోపాటు ఆడిటోరియం, మెమోరియల్, మ్యూజియం, మినీ థియేటర్‌ను 6.8 ఎకరాల్లో మన అమరావతి ప్రజా రాజధానిలో ఏర్పాటు చేసుకోనున్నాం’ అని లోకేశ్ వివరించారు.



### ఆయన ప్రాణత్యాగంతోనే ఆంధ్ర ఆవిర్భావం

“కేవలం విగ్రహం ఏర్పాటే కాదు, ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని దూండి రాకేష్‌ను కోరుతున్నా. 58 అడుగుల విగ్రహం ఎందుకని చాలామంది అనుకోవచ్చు. దీనివెనుక చరిత్ర ఉంది. పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన ప్రాణత్యాగంవల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. దీంతోపాటు నెహ్రూ ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ వల్ల తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదు, భాషా ప్రయుక్త రాష్ట్రాలు దేశంలో ఏర్పడ్డాయి” అని మంత్రి లోకేశ్ ఉద్ఘాటించారు.

### సమాజంలో మార్పు కోసం అహర్నిశలూ పోరాడారు

“పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షతో దేశంలోనే పెను మార్పులు సంభవించాయి. ఆయన కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసమే పోరాడలేదు. సమాజంలో మార్పు కోసం అహర్నిశలూ పోరాడారు. దళిత సోదరులు ఆలయ ప్రవేశం కోసం పోరాడారు. వివిధ సామాజిక అంశాలపై ఐదుసార్లు నిరాహార దీక్షలు చేశారు. ఆయన ఏకంగా సబర్మతి ఆశ్రమానికి వెళ్లి గాంధీ తాత దగ్గరనుంచి అహింసను ఆయుధంగా చేసుకున్నారు. పొట్టి శ్రీరాములులాంటి వారు పదిమంది ఉంటే చాలు. దేశానికి స్వాతంత్ర్యం ఒక్క ఏడాదిలోనే వస్తుందని గాంధీ తాత సైతం వ్యాఖ్యానించారంటే.. శ్రీరాములు నిబద్ధతను అర్థం చేసుకోవచ్చు” అని లోకేశ్ పేర్కొన్నారు.

### నమ్మిన సిద్ధాంతం కోసం జీవితం త్యాగం

“పొట్టి శ్రీరాములు గురించి పాఠ్యాంశాల్లో చదువుకున్నాం. కానీ ఆయన చేసిన కార్యక్రమాల వెనుక ఎంతో ఆలోచన, త్యాగం ఉందని అర్థం చేసుకోవాలి. దాన్నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉంది. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితం త్యాగం చేశారు శ్రీరాములు. ఒక్క మార్కు తక్కువొస్తే.. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రోజులు చూస్తున్నాం. పొట్టి శ్రీరాములు దగ్గర నుంచి పట్టుదల, కమిట్‌మెంట్ నేర్చుకోవాలి. మనం ఏదైనా సాధించాలనుకుంటే తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక ఉంటుంది. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో అదే చూశాం. ఆయన దీక్షకు కూర్చొన్నప్పుడు చాలామంది రాలేదు. ఎప్పుడైతే ఆయన ఆరోగ్యం క్షీణించడం మొదలుపెట్టిందో ఆంధ్ర రాష్ట్రం మొత్తం ఆయన వెనుక నిలబడింది” అని లోకేశ్ భావోద్వేగంతో వివరించారు.

### పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా అనుకున్నది సాధించాలి

“ఇన్ని దశాబ్దాలైనా ఈ రోజు ఆయనను గుర్తుచేసుకుంటున్నామంటే.. ఆయన చేసిన త్యాగం వల్లే. మనం ఏ కార్యక్రమం చేసినా ఆయనను గుర్తుచేసుకోవాలి. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మనం అనుకున్నది సాధించాలి. పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుకుంటున్నప్పుడు ఆర్యవైశ్య సామాజిక వర్గంనుంచి కొణిజేటి రోశయ్య నాకు గుర్తుకువస్తారు. రోశయ్య తాత ఎప్పుడైతే గవర్నర్ అయ్యారో ఏడాదికోసారి ఆయనతో మాట్లాడేవాడిని. రాజకీయాల్లో మీరు లేని లోటు తెలుస్తోందని ఆయనతో చెప్పా. మిమ్మల్నిచూసి పెరిగానని, ఏవిధంగా అసెంబ్లీలో పోరాడారో.. రాజశేఖర్ రెడ్డికి, చంద్రబాబుకి మధ్య యుద్ధం జరుగుతుందంటే ఒక్కమాటతో దానిని చల్లబరిచేవారు. అది మీ గొప్పతనం ఇప్పటి రాజకీయాల్లో లేకుండా పోయిందని ఎన్నోసార్లు చెప్పాను” అంటూ లోకేశ్ గడచిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

### పొట్టి శ్రీరాములు చరిత్రపై అధ్యయనం జరగాలి

“రాష్ట్రం కోసం చాలామంది పనిచేశారు. వారిని మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు స్మృతివనం ద్వారా మనం కేవలం వీడియోలు, ఫోటోలు మాత్రమే కాకుండా ఒక చైర్ కూడా ఏర్పాటుచేసి పొట్టి శ్రీరాములు సమాజానికి ఏవిధంగా పనిచేశారో, దానిపై అధ్యయనం చేయాల్సిన అవసరముంది. దానికి వేదికపై ఉన్న పెద్దల సహకారం కోరుతున్నా. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో పెద్దగా ఫోటోలు లేవు. ఆయన ఫోటోలన్నీ సేకరించాలి. లైబ్రరీనుంచి బుక్స్ తీసుకువచ్చి వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. స్మృతివనం నిర్మించడమే కాదు.. ఒక చైర్ ఏర్పాటుచేసి ఆయన చరిత్రపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది” అని లోకేశ్ ప్రతిపాదించారు.

### ఇది కమిట్‌మెంటే కాదు.. ఎమోషన్ కూడా

“పాదయాత్ర చేస్తున్నప్పుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సోదరులు కోరారు. అప్పుడే హామీ ఇవ్వడం జరిగింది. ఇది కమిట్‌మెంట్ మాత్రమే కాదు.. ఇది నాకో ఎమోషన్. పాదయాత్రలో మిమ్మల్ని కలిసిన తర్వాతనే ఆయన గురించి తెలుసుకున్నాను. అందుకే ఒక ఎమోషన్‌తో మేం అందరం పనిచేస్తున్నాం. అన్నిరకాలుగా ట్రస్ట్‌కు మేం సహకరిస్తాం, నిలబడతాం. కలిసికట్టుగా ముందుకెళ్లి ఎవరూ ఊహించనట్టుగా అద్భుతమైన స్మృతివనం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. అమర్ రహే పొట్టి శ్రీరాములు” అని లోకేశ్ భావోద్వేగంతో ప్రకటించారు.




ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ మాట్లాడుతూ “అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రతిష్టించాలని, ఆడిటోరియం నిర్మించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను కోరిన వెంటనే అంగీకరించారు. ఆ బాధ్యతను మంత్రి నారాయణ మీద వేసుకుని సీఆర్డీయే అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించారు. వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరితే సీఎంని ఒప్పించి, పెనుగొండ పంపించి పట్టువస్త్రాలు సమర్పించిన ఘనత ఎన్డీయే కూటమిది. పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం కోసం అమరావతి నడిబొడ్డున 6.8ఎకరాల స్థలం కేటాయించారు. రాబోయే మార్చి 16న 58అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్‌తో ఆవిష్కరింపజేస్తామని మాట ఇస్తున్నా” అని ప్రకటించారు.



మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... మంత్రి లోకేష్ గేమ్ చేంజర్. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించాలని రాకేష్‌కు ఆలోచన రావడం గొప్ప విషయం. ఇందుకు ధన్యవాదాలు. మా టీజీవీ గ్రూప్ తరపున మొదటి విరాళం రూ.కోటి అందిస్తున్నాం. ఇతర ఏ సహకారం కావాలన్నా అందిస్తాం. గత ఎన్నికల్లో 95శాతం ఆర్యవైశ్యులు కూటమికి ఓటేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా నాకు కూడా మంచి శాఖ కేటాయించి గుర్తింపునిచ్చారు” అని ఆనందం వ్యక్తంచేశారు.



మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ.. హరిజనుల కోసం పొట్టి శ్రీరాములు ఉద్యమాలు చేశారు. 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి పాల్పడ్డారు. అలాంటి వ్యక్తికి విగ్రహం ఏర్పాటు చేయాలని లోకేశ్.. సీఎంకు ప్రతిపాదించగానే వెంటనే ఆదేశాలు జారీ అయ్యాయి. 6.8 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం. 2026 మార్చి 16 నాటికి స్మృతివనం నిర్మాణం పూర్తి చేస్తామని చెబుతున్నారు. సీఆర్డీయే తరపున అన్ని విధాల సహకారం అందిస్తా”మని హామీ ఇచ్చారు. అనంతరం పొట్టి శ్రీరాములు వారసులు నలుగురిని స్టేజిపైకి ఆహ్వానించి మంత్రి లోకేష్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంత్రి లోకేష్‌కు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ పొట్టి శ్రీరాములు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-కామర్స్‌లోకి ఆప్కో

- ఇక ఇంటి ముంగిటకే చేనేత వస్త్రాలు
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జియోమార్ట్‌లతో అనుసంధానం
- సంప్రదాయ వస్త్రాలు సహా రెడీమేడ్ ఉత్పత్తుల అమ్మకం
- నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ
- యువతను ఆకట్టుకునేలా రెడీమేడ్ చేనేత దుస్తులు
- రోజురోజుకూ పెరుగుతున్న చేనేత వస్త్రాల వినియోగం
- నేతన్నలకు 365 రోజుల ఉపాధే కూటమి లక్ష్యం



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయస్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్‌లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టుచీరలతోపాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షోరూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా అన్ని వర్గాలవారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లో అందుబాటులో ఉంచింది.

## చేనేత వస్త్రాల డోర్ డెలివరీ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్‌దే హవా. ఇంటిదగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్‌లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతోపాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ-కామర్స్‌లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్‌లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ-కామర్స్‌లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది.

## ఈ-కామర్స్‌కు 40 ఆప్కో షోరూమ్‌ల అనుసంధానం

రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతోపాటు దేశవ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్‌లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షోరూమ్‌లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షోరూమ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థలకు 40 ఆప్కో షోరూమ్‌లను అనుసంధానం చేసింది.

## నూతన డిజైన్లతో చేనేత రెడీమేడ్ దుస్తులు

చేనేత అనగానే అందరికీ గుర్తుకొచ్చేది చీరలు, తువాళ్లు, లుంగీలు, దుప్పుట్లు, షర్ట్ బిట్లు. ప్రస్తుతతరం అభిరుచులకు అనుగుణంగా అన్ని వర్గాల వారికీ నచ్చేలా నూతన డిజైన్లతో రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారుచేసి అమ్మకానికి పెట్టింది. ఇందుకోసం పలువురు డిజైనర్లను సైతం ప్రభుత్వం నియమించింది. వధూవరులకు అవసరమైన దోతీలు, మోడి జాకట్లు, చీరలు, షర్టులు, లెనిన్ షర్ట్‌లతో పాటు నేటి యువతను ఆకట్టుకునేలా కుర్తాలు, షార్ట్ కుర్తాలను సైతం అమ్మకాలు చేస్తున్నారు. చిన్న పిల్లలకు కూడా సరిపడేలా గౌన్లు, ఇతర దుస్తులను కూడా కొత్త కొత్త డిజైన్లతో సిద్ధం చేసి విక్రయాలు చేస్తోంది. కలంకారీ చీరలు, పెన్ కలంకారీ చీరలు, డిజిటల్ ప్రింటెడ్ చీరలు, ఎంబ్రాయిడింగ్ చీరలను కూడా ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ-కామర్స్‌లో చేనేత వస్త్రాల లభిస్తుండడంతో, విక్రయాలు గణనీయంగా పెరిగాయి. దీంతో చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తోంది.





## నేతన్నకు 365 రోజుల ఉపాధే లక్ష్యం

నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే... మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్‌తో ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా ఈ-కామర్స్‌లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్‌లైన్‌లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించాం. నేటితరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షోరూమ్‌లతోపాటు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేస్తున్నాం. నేతన్నలకు రెడీమేడ్ దుస్తుల కోసం అవసరమైన మెటీరియల్ తయారీపై శిక్షణ సైతం అందజేస్తోంది. దీంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత అమ్మకాలు ఊపందుకున్నాయి.

# పౌర కేంద్రీకృత పురోగతికి జిఎస్టీ సంస్కరణలు సంకేతం

### కేంద్రాన్ని అభినందిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): రోజువారీ నిత్యావసరాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం.. అంతటా సవరించిన శ్లాబ్‌లతో కూడిన జిఎస్టీ సంస్కరణలను కేంద్రం ప్రవేశపెట్టడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'పేదలకు అనుకూలమైన వృద్ధి ఆధారిత నిర్ణయం.. రైతుల నుంచి వ్యాపారాల వరకు సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పరివర్తనాత్మక చర్యకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభినందిస్తున్నాను. స్వాతంత్ర్య దినోత్సవాన ప్రధాని మోదీ ప్రకటించినట్లుగా తదుపరి తరం జిఎస్టీ సంస్కరణలు మన పన్ను చట్రంయొక్క



వ్యూహాత్మక, పౌర కేంద్రీకృత పురోగతిని సూచిస్తాయి. ప్రతి భారతీయుడికి మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారిస్తాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# పీపీపీ మోడల్‌లో లిడ్ క్యాప్ భూముల అభివృద్ధి

- విజయవాడ, తిరుపతిలో మల్టీపర్పస్ కాంప్లెక్స్‌ల నిర్మాణం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడి

అమరావతి (చైతన్య రథం): లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్‌పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటోనగర్‌లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటోనగర్‌లో ఎకరా లిడ్ క్యాప్ స్థలాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేసే అంశంపై సమీక్షలో సదీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి విధానాలు రూపొందిస్తామని మంత్రి డోలా తెలిపారు. సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎంఎం నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు, సునీల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడిదారులకు పూర్తి సహకారం

- ఒప్పంద సమయానికి ప్రాజెక్టులు పూర్తిచేయాలి
- ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- పునరుత్పాదక రంగంలో ఏపీ ముందంజ
- యాక్సిస్ ఎనర్జీ,సుజ్లాన్, రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి గొట్టిపాటి సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక రంగంలో వివిధ ప్రాజెక్టులు చేపడుతున్న పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ ప్రాజెక్టులు చేపడుతున్న రిలయన్స్, యాక్సిస్ ఎనర్జీ, సుజ్లాన్ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఆయా కంపెనీల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. యాక్సిస్ ఎనర్జీ, సుజ్లాన్, రిలయన్స్ కంపెనీలు ఎంఓయూ నిబంధనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలన్నారు. ఎంఓయు ప్రకారం అనుకున్న సమయానికి ప్రాజెక్టులు పూర్తిచేసే బాధ్యత సదరు కంపెనీలదేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణలో స్థానిక యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న పనులలోనూ ఎక్కువమంది స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. దీనికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలని వెల్లడించాలన్నారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని, పారదర్శకతతో పనులు చేయాలని కంపెనీలను ఆదేశించారు. ప్రాజెక్టుల సత్వర అనుమతుల కోసం ఇప్పటికే పారదర్శకమైన సింగిల్ విండో విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరిచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే అర్హులైన వారికి నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో పునరుత్పాదక రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని చెప్పారు.

### గత ప్రభుత్వ విధానంతో భారీగా నష్టపోయామన్న కంపెనీలు...

సమీక్ష సందర్భంగా కంపెనీల ప్రతినిధులు పలు అంశాలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ విధానంతో గత ఐదేళ్లలో భారీగా నష్ట పోయామని మంత్రికి తెలిపారు. భూసేకరణలో ఎదురువుతున్న సమస్యలను వివరించారు. కూటమి ప్రభుత్వ మద్ధతుతో రాబోయే మూడేళ్లలోనే సోలార్, విండ్, సీబీజీ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వివరణ ఇచ్చారు. అదేవిధంగా పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి రాష్ట్రంలోని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు సదరు కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. యాక్సిస్ ఎనర్జీ ప్రతినిధులు మాట్లాడుతూ., బ్రూక్‌ఫీల్డ్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఎవ్రెన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా 3,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సోలార్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించామని తెలిపారు. సుమారు రూ.30,500 కోట్లకు పైగా పెట్టుబడులుపెట్టి, 3,500 ఉద్యోగాలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామని సదరు ప్రతినిధులు మంత్రికి స్పష్టం చేశారు. అనంతరం సుజ్లాన్ ప్రతినిధులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా కుదేరు యూనిట్‌లో అధిక సామర్థ్యం కలిగిన గాలిమర టర్బైన్ల తయారీకి ప్లాంట్‌ను అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. దీనివలన ప్రస్తుతం 1,200మందికి ఉపాధి కల్పించామని వెల్లడించారు. ఏటా మరో 500 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.12,000 కోట్లు పెట్టుబడులు పెట్టి., 1,375 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విండ్ ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. విండ్ టర్బైన్ల తయారీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా దేశంలోనే అతి పెద్ద గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించామని సుజ్లాన్ ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి వివరించారు.విండ్ అనుకూల ప్రాంతాల్లో సోలార్ ప్రాజెక్టుల అనుమతులపై సమీక్షించాలని మంత్రిని కోరారు.

### రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుతో 2.5 లక్షల మందికి ఉపాధి

రాష్ట్రంలోఏర్పాటవుతున్న సీబీజీ ప్లాంట్ల పురోగతిపై రిలయన్స్ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ... సకాలంలో ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేసి, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. రైతులకు లాభదాయకమైన కౌలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలిదశలో ప్రకాశం, నెల్లూరు, పల్నాడు జిల్లాల్లో సీబీజీ ప్లాంట్లనిర్మాణం జరుగుతుందని, అనంతరం అన్నమయ్య, కడప జిల్లాల్లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోనే రిలయన్స్ సంస్థ రూ.65వేల కోట్ల భారీ పెట్టుబడులతో సీబీజీ ప్లాంట్లు పెట్టేందుకు ముందుకు వచ్చిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

ఐటీ, పరిశ్రమల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. మొత్తం 500 సీబీజీ ప్లాంట్ల ద్వారా రాష్ట్రంలో సుమారు 2.5 లక్షల మందికి ఉపాధి కల్పి స్తామని స్పష్టం చేశారు. ఉపయోగంలోలేని ప్రభుత్వ భూమికి ఎకరాకు రూ.15వేల కౌలు, రైతుల భూము లకు ఎకరాకు రూ.31వేల కౌలురూపంలో ఆదాయం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఇంధన శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తురకపాలెంలో వరుస మరణాలు

- పరిస్థితి సమీక్షించి నివేదిక ఇవ్వాలన్న మంత్రి సత్యకుమార్
- తురకపాలెంలో పర్యటించిన రాష్ట్ర ఉన్నత వైద్యుల బృందం
- రక్త నమూనాల నివేదిక కోసం చూస్తున్నాం: రఘునందన్



గుంటూరు (చైతన్య రథం): గుంటూరు రూరల్ మండలం తురకపాలెం ప్రాణభయంతో విలవిల్లాడుతోంది. దాదాపు మూడు వేల జనాభా ఉన్న గ్రామంలో గత ఐదు నెలల్లో 28 మరణాలు సంభవించాయి. జులై, ఆగస్టు నెలల్లోనే 20మంది వరకు మరణించారు. గత నాలుగైదు రోజుల్లో బాలశౌరి (50), నీలాంబరం (50), ఆరోగ్యమ్మ (60) వివిధ రోగ లక్షణాలతో ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో గ్రామానికి వెళ్లి పరిస్థితిపై సమీక్షించాలని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నేడు డీఎంఈ డాక్టర్ రఘునందన్ నేతృత్వంలో రాష్ట్ర వైద్య బృందం తురకపాలేనికి వెళ్లింది. మరణాలకు దారితీసిన కారణాలను రక్త నమూనాల రిపోర్టులు అందాకే చెప్పగలమని రాష్ట్ర ఉన్నత వైద్యుల బృందం పేర్కొంది. ఈ గ్రామంలో గడచిన 5 నెలల్లో 30మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఈ నెలలో ఇప్పటి వరకు రెండు మరణాలు చోటుచేసుకున్నాయి. ఈ మరణాలు మెలైడియోసిస్ కారణంగా జరిగాయా? లేదా? అన్న విషయం శనివారంలోగా అందే రక్త నమూనాల పరీక్షల నివేదిక ఫలితాల ద్వారా తెలుస్తుందని ఉన్నత వైద్యుల బృందానికి నేతృత్వం వహించిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ రఘునందన్ మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం గుంటూరు జిజిహెచ్‌లో ఇద్దరు ఇన్ పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు జ్వరంతో ఉన్న 29మందినుంచి సేకరించిన రక్తనమూనాలను గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని మైక్రోబయోలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నారని చెప్పారు. బ్యాక్టీరియా కారణంగా వచ్చే మెలైడియోసిస్ వ్యాధిపట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐవి యాంటీబయోటిక్ చికిత్స ద్వారా రోగులు కోలుకుంటున్నారని చెప్పారు.

వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డిఎంఈ డాక్టర్ రఘునందన్, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, స్థానిక వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణ్ ఇతర అధికారులు తురకపాలెం గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మరణించినవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తురకపాలెంలో డాక్టర్ రఘునందన్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ఏడాది జనవరినుంచి మార్చి మధ్య ఐదుగురు మరణించారు. ఏప్రిల్‌లో 2, మేలో 3, జూన్‌లో 2, జులైలో 10, ఆగస్టులో 10 చొప్పున మరణాలు నమోదయ్యాయి. బీపీ, షుగర్, కిడ్నీల పనితీరు మందగించడంవంటి ఇతర వ్యాధులు కలిగిన మరణించిన వారిలో 80 శాతం పురుషులున్నారు. ఓ ప్రయివేట్ ఆసుపత్రి రోగుల నుంచి సేకరించిన నమూనాలను పరీక్షించగా ఇద్దరు మెలైడియోసిస్ బారిన పడినట్టు గుర్తించారని మా దృష్టికొచ్చింది. గత నెలలో వేర్వేరు తేదీల్లో ఈ రెండు కేసులు వచ్చాయి. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ల్యాబ్‌లో జరిగే పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం. తురకపాలెం గ్రామంలో గతనెల 29నుంచి వైద్య శిబిరం కొనసాగుతోంది. గ్రామ జనాభా 2500 కాగా, వీరిలో ఇప్పటి వరకు 1200 మందికి పరీక్షలు చేశాం. బుధవారం 42మంది పరీక్షలు చేయించుకోగా వీరిలో ఎక్కువ మందిలో జ్వరపీడితులున్నారు. వీరు ఇళ్ల వద్దనే చికిత్స పొందుతున్నారు. వీరిలో ఎక్కువ మందికి దగ్గు, కీళ్ల నొప్పులున్నాయి. స్థానికుల్లో 30 ఏళ్లు దాటిన వారిలో బీపీతో 30శాతం, షుగర్‌తో 10 శాతం బాధపడుతున్నారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది" వెల్లడించారు. తురకపాలెం గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని డీఎంఈ డాక్టర్ రఘునందన్ చెప్పారు. స్థానికులు పరిసర ప్రాంతాల్ని శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు.

### గ్రామస్థులందరికీ పరీక్షలు: మంత్రి ఆదేశం

తురకపాలెంలోని అందరికీ కిడ్నీ పరీక్షలు, షుగర్‌తో పాటు అవసరమైన ఇతర పరీక్షలు చేయాలని వైద్యారోగ్య అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వైద్య శిబిరాల్ని కొనసాగించాలని, వ్యక్తిగత శుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించాలని సూచించారు. మరోవైపు తురకపాలెం గ్రామంలో ఉన్నప్పుడే డీఎంఈ డాక్టర్ రఘునందన్‌కు ఫోన్ చేసి క్షేత్రస్థాయి సమాచారాన్ని తెలుసుకున్నారు.

# అమరావతిపై దుష్ప్రచారం..ప్రజలు క్షమించరు

- అది చాలా సురక్షితమైన నగరం
- గ్రాఫిక్స్ అంటున్న వారు వచ్చి చూడాలి
- మార్చికి అధికారులు, ఉద్యోగుల భవనాలు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి(చైతన్యరథం): అమరావతి అత్యంత సురక్షితమైన రాజధాని అని పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారా యణ మరోసారి స్పష్టం చేశారు. కొంతమంది పనిగట్టుకుని మరీ అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసలు అమరావతిలో ఎలాంటి పనులేమీ జరగడం లేదని.. గ్రాఫిక్స్ మాత్రం చూపిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు క్షమించరని ధ్వజమెత్తారు. ఇలా ప్రచారం చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి పరిస్థితిని చూడాలని హితవు పలికారు. రాజధా నిలోని నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ 1, టైప్ 2 భవనాలతో పాటు గ్రూప్ డీ ఉద్యోగుల భవనాలను మంత్రి బుధవారం పరిశీలించారు.

ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయి..ఎప్పటివరకు పూర్తవుతాయి..భవనాలతో పాటు ఇతర మౌళిక వసతుల కల్పన ఎప్పటికి పూర్తవుతుందనే వివరాలను సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్ట్ సంస్థ ప్రతిని ధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో వివరాలు వెల్లడించారు.



శరవేగంగా రాజధాని పనులు

అమరావతి పనుల్లో ప్రస్తుతం 13 వేల మంది ఉద్యోగులు, కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారు. అలాగే పొక్లెయినర్లు, జేసీబీ లు, ఇతర యంత్రాలు సుమారు 2500 వరకూ పనిచేస్తున్నాయి. వర్షాలు కూడా తగ్గడంతో పనులు తిరిగి ఊపందుకున్నాయని చెప్పారు. గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ 1 భవనాల్లో నాలుగు టవర్లలో 384 ప్లాట్లు, ఒక్కొక్కటి 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో 9.62 లక్షల విస్తీర్ణంలో పనులు వేగంగా జరుగుతున్నాయని తెలి పారు. ఇక టైప్ 2 భవనాల్లో మరో నాలుగు టవర్లలో 336 ప్లాట్లు ఒక్కొక్కటి 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7.4 లక్షల విస్తీ ర్ణంలో జరుగుతున్నాయని వివరించారు. మరోవైపు గ్రూప్ డీ ఉద్యోగుల కోసం మొత్తం ఆరు టవర్లలో 720 ఫ్లాట్లు ఒక్కొక్కటి 900 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10.2 లక్షల విస్తీర్ణంలో వేగం గా నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. మొత్తంగా 27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1440 ఇళ్ల నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని వివరించారు. శ్లాబ్ పనులు దాదాపు పూర్తికాగా మిగిలిన వాటికి నవంబరు నాటికి పూర్తవుతాయని చెప్పారు. సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం కూడా వేగంగా జరుగు తుం దని తెలిపారు. అన్ని భవనాలు మార్చి నెలాఖరులోగా పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వెళుతున్నట్లు మంత్రి చెప్పారు. వీటిలో 50 శాతం ఇళ్లు అక్టోబర్ రెండు నాటికి పూర్తవుతాయని.. అయితే అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు.

**అమరావతి చాలా సేఫ్ సిటీ..**

అమరావతిలో 360 కి.మీ మేర ట్రంక్ రోడ్లు, 1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు, 4000 నివాస భవనాలు, ఐకానిక్ భవనా లు పనులు ఎంతో వేగంగా జరుగుతున్నాయి. కానీ అమరావతిలో పనులేమీ జరగడం లేదని పనిగట్టుకుని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు అమరావతిలో ఏం జరుగుతుందో ఇక్కడికి వచ్చి చూస్తే తెలుస్తుంది. అమరావతి అంతా గ్రాఫిక్స్ అంటున్న వారిని ప్రజలు క్షమించరు. అమరావతి చాలా సేఫ్ సిటీ. అమ రావతిలో వరద నివారణ కోసం నెదర్లాండ్స్ నిపుణులతో డిజైన్ చేయించాం. అమరావతికి ఎలాంటి ముంపు లేకుండా కాలువలు, రిజర్వాయర్లు నిర్మాణం చేస్తున్నారు. ఏది ఏమైనా చెప్పిన ప్రకారం మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

## డీఎస్సీలో ఉచిత శిక్షణతో

# 152 మంది మైనార్టీలకు ఉద్యోగాలు

- త్వరలో వారందరికీ సన్మానం
- మరింత సమర్థవంతంగా సీఈడీఎం
- ఆన్‌లైన్‌లోనూ శిక్షణకు సన్నాహాలు
- మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్

అమరావతి(చైతన్యరథం): కేంద్ర, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు సెంట ర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్(సీఈడీఎం) ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. మెగా డీఎస్సీలో సీఈడీఎం ద్వారా శిక్షణ తీసుకుని 152 మంది ఉపా ధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం 1994లో తెలుగుదేశం ప్రభుత్వం సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీయం)ను స్థాపిం చడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రం లో కర్నూలు, గుంటూరు,విశాఖపట్నంలలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు కూడా నిర్వహిస్తున్నట్లు



పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సంసిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఉన్న నైపుణ్య మైన సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విడుదల చేసిన మెగా డీఎస్సీ పరీక్షలకు సీఈడీఎం పర్యవేక్షణలో 1780 మంది మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపా రు. ఇందులో 1200 మందికి పైగా అభ్యర్థులు అర్హత మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని విజయం సాధించిన 152 మంది మైనారిటీ అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలనకు హాజరై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. వారిని మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో త్వరలో సన్మానించ బోతున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీఈడీఎంను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలను కార్యాచరణ బద్ధంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు ఆన్‌లైన్‌లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు జరు గుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనకు స్పందన

- తయారీ ధరలకే అందుబాటులో వస్త్రాలు
- గత 8 రోజుల్లో రూ.1.40 కోట్ల ఆదాయం
- హెల్ప్ వీవర్స్..సేవ్ వీవర్స్ మన నినాదం
- చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి
- విజయవాడలో అధికారులతో స్టాల్స్ పరిశీలన

విజయవాడ (చైతన్యరథం): వారంరోజుల క్రితం విజయవాడ నగరంలో ప్రారంభించిన గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన – 2025)కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి తెలిపారు. నగరంలో గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన–2025) స్టాల్స్‌ను సీనియర్ ఐఏఎస్ అధికారులు కే.సునీత, సూర్య కుమారి, లావణ్య వేణి, డి.హరిత, ఏపీపీఎస్సీ చైర్మన్ అనురాధ లతో కలసి బుధవారం పరిశీలించి కొనుగోలు చేశారు. అమ్మకా లు ఎలా ఉంటున్నాయో స్టాల్స్ నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి మాట్లాడుతూ గత సోమవారం గాంధీ బునకర్ మేళాను శేషసాయి కళ్యాణ వేదికలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నేతన్నలు చేతితో తయారు చేసిన వస్త్రాలను ప్రజలు కొనుగోలు చేసి ఆదరిం చాల్సిన అవసరం మనందరిపై



ఉందన్నారు. చేనేత హస్తకళల ప్రదర్శనలో స్థానిక ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని, మన ప్రాచీన కళలను ఆదరించి అక్కున చేర్చుకునే విధానం మన సంస్కృతిలో ఒక భాగంగా ఉందన్నారు. దీనివల్ల మన కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు స్టాల్స్‌లో వస్త్రాల అమ్మకాల ద్వారా రూ.1.40 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. హెల్ప్ వీవర్స్... సేవ్ వీవర్స్ అనేది మన నినాదం అన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనలో అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

# శరవేగంగా పోలవరం పనులు

- షెడ్యూల్ ప్రకారమే డయాఫ్రం వాల్
- భూసేకరణ, పునరావాసానికి ప్రాధాన్యం
- ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): పోలవరం, పోలవరం ఎడమ ప్రధాన కాలువ, పోలవరం పునరావాస పనులపై మంత్రి నిమ్మల రామా నాయుడు బుధవారం సమీక్షించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్, ఆర్అండ్ఆర్ కమిషనర్ రాంసుందర్ రెడ్డి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. వానాకాలంలో భారీ వరదల్లో సైతం డీ వాటరింగ్ చేస్తూ పోలవరం పనులు జరుగుతుండటంపై విదేశీ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బట్రస్ డ్యాంతో ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్‌ను కంట్రోల్ చేసి పనులు చేయగలుగుతున్నామని తెలిపారు. గ్యాప్ 1 రాక్ ఫిల్ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మోడల్ డ్యాంను పూర్తి చేయాలని సూచించారు. ఏజెన్సీతో పాటు స్వయంగా ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ లేబొరేటరీ, నాణ్యత పరిక రాలపై ప్రశంసలు తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతూ 42శాతం..578 మీటర్లు పూర్తయినట్లు వివరించారు. పోలవరం ఎడమ, కుడి కాలువల కనెక్టివిటీస్‌కు గ్యాం ట్రీస్ సంఖ్యను పెంచి 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా ముందుకు వెళుతున్నామని చెప్పారు. పోలవరం నిర్మాణంతో పాటు భూసేకర ణ, పునరావాసం, పనులకు సమప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలవరం పునరావాస కాలనీల ఇళ్ల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన కోసం రూ.739 కోట్లతో టెండర్లతో పనులు పిలిచినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. జాతీయ రహదారుల క్రాసింగ్‌ల దగ్గర వంతెనల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియని జగన్, వైసీపీ నాయకులు పోలవరంపై దుష్ప్రచారం చేస్తే జనాలు నమ్మే పరిస్థితుల్లో లేరని హితవుపలికారు.

## వైసీపీ నేతల ఇళ్లు, కంపెనీల్లో సిట్ తనిఖీలు

చిత్తూరు (చైతన్య రథం): ఏపీ మద్యం కేసులో సిట్ దర్యాప్తు కొనసా గుతోంది. వైకాపా నేత విజయానందరెడ్డి ఇళ్లు, కంపెనీల్లో సిట్ తనిఖీలు చేస్తోంది. చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో, నంలదానగర్‌లోని నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లో అధికారులు సోదాలు చేస్తున్నారు. విజయానందరెడ్డి 2024లో వైకాపా తరఫున పోటీచేసి ఓడిపోయారు.ఆయనను రెండ్రోజుల క్రితం విజయవాడ సిట్ కార్యాలయానికి పిలిచి విచారించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సుతో సీబీఆర్ ఇన్ఫ్రా కంపెనీ ఉండటంపై అధికారులు ఆరా తీస్తున్నారు. వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డికి సంబంధించి తిరుపతి,హైదరాబాద్‌లోనూ సిట్ తనిఖీలు సాగుతున్నాయి.

చైతన్యరథం

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు

**బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి అభినందనీయం**
**ఆర్థిక, సామాజికాభివృద్ధికి సహకారం అందిస్తాం**
**ఏబీబీఎంఎస్ ఉపాధ్యక్షుడు జి.సుబ్రహ్మణ్యంశర్మ**



మంగళగిరి (చైతన్యరథం): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు, అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం ఉపాధ్యక్షుడు జి.సుబ్రహ్మణ్యం శర్మ బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమి తులైన బుచ్చి రాంప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి చేస్తున్న కృషి అభినందనీయ మని ప్రశంసించారు. గతంలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, అధికారులు కానీ తమకు అపాయింట్‌మెంట్ ఇచ్చేవారు కాదని తెలిపారు. రెండుసార్లు అపాయింట్‌మెంట్ ఇచ్చినా ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసుకోగా రెండు సార్లు క్యాన్సిల్ చేశారని గుర్తు చేశారు. నేడు చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోకముందే అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘానికి బుచ్చి రాంప్రసాద్ ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోని బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయవచ్చని, అందుకు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ తరపున తమ సహకారాలు కావాలని బుచ్చి రాంప్రసాద్‌ను కోరారు. అలానే ఏపీలోని బ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బుచ్చి రాంప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీబీఎం ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు చక్రవర్తి రమణా చార్య, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్యాం రఘునందన్, రాష్ట్ర అధ్యక్షులు గోవింద శర్మ, ఏబీబీఎంఎస్ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పశ్చిమ వాయువ్య దిశగా అల్పపీడనం

**- ఉత్తరాంధ్రకు వర్ష సూచనలు**

అమరావతి (చైతన్యరథం): వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడ నం ఉత్తర ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రాబోయే 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర ఒడిశా, దానిని ఆనుకుని ఉన్న జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు కదిలేందుకు అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారా మరాజు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 5గంటల నాటికి అన కాపల్లి జిల్లా నక్కపల్లిలో 54 మిమీ, విశాఖ జిల్లా గాజువాకలో 53.2 మిమీ, అనకాపల్లి జిల్లా వేంపాడులో 44.5 మిమీ, విశాఖ జిల్లా నాతయ్యపాలెంలో 44.2 మిమీ, విజయనగరం జిల్లా మెరకముడిదాంలో 36 మిమీ చొప్పున వర్ష పాతం రికార్డయిందని వెల్లడించారు. గోదావరి నది వరద ప్రవాహం స్వల్పం గా పెరిగే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు గోదావరి భద్రాచలం వద్ద నీటి మట్టం 40.7అడుగులు, ధవళే శ్వరం కాటన్ బ్యారేజి వద్ద 8,67,660 క్యూసెక్కులు ఉందన్నారు. కృష్ణానది వరద తగ్గు ముఖం పట్టిందని ప్రకాశం బ్యారేజి వద్ద 76,216 క్యూసెక్కులు ఉందన్నారు. కృష్ణా, గోదావరి నదుల వరద ప్రవాహం పూర్తి స్థాయిలో తగ్గే వరకు నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు.

# త్వరితగతిన ట్రాన్స్‌కో ప్రాజెక్టులు



**- 2027 నాటికి పూర్తయ్యేలా చర్యలు**
**- నాణ్యతాలోపం లేకుండా పనులు**
**- నిర్మాణ వ్యయం తగ్గేలా చూడాలి**
**- మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): ట్రాన్స్‌కో ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. రూ.6 వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు మంత్రికి వివరించారు. సీఆర్డీఏలో అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థపై ఆరా తీసిన మంత్రి.. అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. సీఆర్డీఏ పరిధిలో జరిగే నిర్మాణాలకు అత్యాధునిక టెక్నాల జీని అవలంబించాలని సూచించారు. ఆక్వా రైతులకు చేయూతని చ్చేలా సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సూచనలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రిప్పింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారుల ను ఆదేశించారు. విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఇతర పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విజయవాడ, వైజాగ్ నగరాల్లో ఏర్పాటు కానున్న మెట్రోకు కావాల్సిన విద్యు త్ సౌకర్యంపై అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని తెలిపారు. 20, 30 ఏళ్ల నాటి పాత సబ్‌స్టేషన్లలో మెయింటినెన్స్‌పై దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీపైనా చర్చించారు. భర్తీకి సీఎం చంద్రబాబు సుముఖత వ్యక్తం చేసినట్లు చెప్పారు.

# బోగస్ డ్వాక్రా గ్రూపులతో రుణాలు

**- జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అవకతవకలు**
**- సీఎం చంద్రబాబుకు నివేదిక ఇస్తాం**
**- 20 సూత్రాల అమలు చైర్మన్ దినకర్**
**- సెర్ప్, మెప్మా అధికారులతో సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ బుధవారం 2019 - 24 మధ్య బోగస్ డ్వాక్రా గ్రూపుల రుణాల పేరుతో గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల అవినీతిపై సెర్ప్, మెప్మా అధికారులతో సచివాలయం లోని తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. సెర్ప్ నుంచి స్త్రీ నిధి ఎండీ హరిప్రసాద్, మెప్మా ఎండీ తేజ్ భారత్, ఇతర ముఖ్య అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడు తూ అనకాపల్లి కలెక్టరేట్‌లో గత మే 24న జరిగిన సమీక్షలో స్పీక ర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 2022 నుంచి నకిలీ డ్వాక్రా సంఘాల పేరుతో రూ.3 కోట్లకు పైగా అనకాపల్లిలో తీసుకున్నార ని, దాంతో ఆ గ్రూపులతో పేర్లు ఉన్న మహిళలు ఆ రుణాలు తీర్చలేక.. కొత్త రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తెచ్చి ఈ అంశంపైన కఠిన చర్యలు అవసరమని కోరారు. ఒక్క అనకాపల్లిలోనే రూ.3 కోట్ల వరకు బోగస్ రుణాలు తీసుకుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా ఎంత తీసుకున్నారనే అనుమానం వచ్చి గత జూన్ 13న సెర్ప్ సీఈఓ, మెప్మా ఎండీలకు రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ గ్రూపుల పేరుతో అక్రమంగా రుణాలు ఎంత తీసుకున్నారు.. వాటిపైన తీసుకున్న చర్యల వివరా లపై నివేదిక కోరినట్లు చెప్పారు. ఇదే అంశంపై ప్రస్తుతం సమీక్ష నిర్వహించిన ట్లు చెప్పారు. ఈ అవకతవకలపై సీఎం చంద్రబాబుకు నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



**సెర్ప్ అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారం**

జగన్ ప్రభుత్వంలో 2019-24 మధ్య గ్రామీణ ప్రాంత నకిలీ గ్రూపులతో రూ.37.51 కోట్లు పక్కదారి పట్టగా, అందులో రూ. 10.65 కోట్లు రికవరీ చేసినట్లు..మరో రూ.26.86 కోట్లు రికవరీ చేయాల్సి ఉందని లెక్కలు సమర్పించారు. కూటమి ప్రభు త్వంలో పారదర్శకంగా డ్వాక్రా గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద స్వయం సహాయ గ్రూపుల నుంచి ఒక లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దా లనే లక్ష్యంలో సెర్ప్ ద్వారా గ్రామీణ ప్రాంతం నుంచి 70 వేల మంది, మెప్మా ద్వారా పట్టణ ప్రాంతం నుంచి 30 వేల మంది మహిళలను లక్ష్యంగా తీసుకున్నారు. తద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయం అయిన లాక్‌పతి దీదీలను దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఏపీ నుంచి అందించే అవకాశం మెండుగా ఉందని పేర్కొన్నారు.

# మాచర్లలో వైసీపీ నేతల భూ కబ్జా

**- తప్పుడు రిజిస్ట్రేషన్లతో భూమి అమ్మేశారు**
**- వీఆర్వో బంధువు పేరుతో భూమి ఆన్‌లైన్**
**- ప్రజావినతుల కార్యక్రమానికి ఫిర్యాదులు**

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల్లో వైసీపీ నేతల భూకబ్జాపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తమ గ్రామంలో సర్వే నెం.489/2లో య.1.35 సెంట్లు భూమిలో 1987 నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవి స్తున్నానని పల్నాడు జిల్లా మాచర్ల మండలం ఏకోనాంపేట గ్రామా నికి చెందిన బాణా వత్ లక్ష్మీనాయక్ తెలిపారు. 2021 నుంచి తనను పొలంలోకి వెళ్లనివ్వకుండా వైసీపీ నేతలు శివకుమార్, నేనావత్ స్వామి తన భూమిని సాగు చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ద్వారా తహసీల్దార్‌కు చెప్పించి అడంగల్‌లో వారి పేరు మీద నమోదు చేయించుకు న్నారని వివరించారు. సమస్యను పరిష్కరించి తన భూమిని తనకు ఇప్పించాలని కోరారు. ఏపీ వన్యకుల క్షత్రియ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సి.ఆర్.రాజన్, గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు అర్జీలు స్వీకరించారు.

**భూమిని మరొకరికి ఆన్‌లైన్ చేశారు**

తన భూమిని వీఆర్వో బంధువుకు అక్రమంగా ఆన్‌లైన్ చేశార ని ప్రకాశం జిల్లా మార్కాపురం 7వ వార్డుకు చెందిన బోయపాటి వెంకటరామయ్య ఫిర్యాదు చేశాడు. దొనకొండ మండలం లక్ష్మీనా రాయణపురం గ్రామ ఇలాకాలో తమ పూర్వీకులకు సంబంధించిన సర్వే నెం.193/2 3.28, 194/4లో 1.18 సెంట్లు, తమ తాత పేరుతో 3.28 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉందన్నారు. 1.18 సెంట్లు తన తండ్రి బోయపాటి లక్ష్మయ్య పేరుపై ఉందని తెలిపారు. లక్ష్మీనారాయణపురం వీఆర్వో ఆళ్ల శివ..అతని మామ పత్తి వెంటసుబ్బయ్య పేరుతో తమ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేశారని వివరించాడు. వారిపై చర్యలు తీసుకుని తన భూమిని తన పేరుపైకి మార్చి సమస్యను పరిష్కరించాలని కోరాడు.



**ఉమ్మడి ఆస్తిని మరొకరికి అమ్మారు**

తమ అన్న సుబ్రహ్మణ్యం నాయుడు తనకు తెలియకుండా ఉమ్మడి ఆస్తిని తండ్రి మరణానంతరం ఆయన పేరుపైకి మార్చుకు ని పాస్ పుస్తకం తెచ్చుకున్నాడని చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం చలంపాళ్యం గ్రామానికి చెందిన గుత్తా సులోచన తెలిపింది. మొత్తం ఆస్తికి తానే హక్కుదారుడినని మరొకరికి అమ్మా రని వివరించింది. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**మార్కాపురంలో వైసీపీ నేతల భూకబ్జా**

తన తండ్రి సయ్యద్ బాషా ఆర్మీలో పనిచేస్తూ 1964లో మార్కాపురంలో సర్వే నంబర్లు 345, 346/323, 347/2బి1, 347/2బి2, 484లో సుమారు 9.52 సెంట్ల భూమిని కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రకాశం జిల్లా మార్కాపురం 2వ వార్డుకు చెందిన సయ్యద్ అబ్దుల్ గఫార్ తెలిపారు. 1994లో తండ్రి మరణం తరువాత ఆ భూమి పత్రాలు తమ అన్న వద్ద ఉన్నాయని వివరించాడు. మాజీ రౌడీషీటర్ షేక్ ఉస్మాన్ వాటిని తీసుకుని ఇంట్లో దాచుకున్నాడని..అతను తన అన్న సయ్యద్ మహబూబ్ బాషాకి బావమరిది అని తెలిపాడు. మాజీ మున్సిపల్ చైర్మన్ నాగూర్ మీరావలి, వైసీపీ నాయకుడు చాతరాజుపల్లె మోహన్, వారి అనుచరులు రెవెన్యూ రికార్డులను చింపేసి దొంగ పాస్‌బుక్‌లు, నకిలీ రిజిస్ట్రేషన్లు సృష్టించి భూమిని కబ్జా చేసుకున్నా రని తెలిపారు. ఈ ప్రక్రియలో దాదాపు 200 మందిని మోసం చేసి కోట్ల రూపాయల విలువైన ప్లాట్లను అమ్మేశారని వివరించారు. తాను ఈ విషయం ప్రశ్నించగానే బెదిరించారని.. ప్రాణ భయంతో ప్రస్తుతం విజయవాడలో ఉంటున్నట్లు తెలిపారు. వారి పై చర్యలు తీసుకుని దొంగ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి తమ ఆస్తులను తిరిగి తమకు అప్పగించాలని కోరారు.

చైతన్యరథం

# 11 కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అమరావతి(చైతన్యరథం): రెండురోజుల క్రితం నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించిన ప్రభుత్వం బుధవారం మరికొన్ని కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. 11 కార్పొరేషన్లకు సంబంధించి 120 మంది డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ కార్పొరేషన్‌లో 42, మైనార్టీ కార్పొ రేషన్‌లో 15, ఓసీ కార్పొరేషన్‌లో 40, ఎస్సీ కార్పొరేషన్‌లో 23 మంది డైరెక్టర్లను నియమించింది.

**1.ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్**

| | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1 | గంగాధర్ కనపర్తి | నెల్లూరు రూరల్ | టీడీపీ |
| 2 | ముప్వల వెంకట సుబ్బయ్య | విజయవాడ ఈస్ట్ | బీజేపీ |
| 3 | పాదం నాగ కృష్ణ | పోలవరం | జనసేన |
| 4 | పెంటారెడ్డి కాసు | ప్రత్తిపాడు | టీడీపీ |
| 5 | పెంటి రాజు మొల్లి | గాజువాక | టీడీపీ |
| 6 | ఆర్. లక్ష్మీదేవి | రాప్తాడు | టీడీపీ |
| 7 | రమేష్ బాబు పులివెల | కోడూరు | టీడీపీ |
| 8 | సత్యవేణి గెడ్డాడ | జగ్గంపేట | టీడీపీ |
| 9 | సింగయ్యవేల్పుల | కొండేపి | టీడీపీ |
| 10 | శ్రీనివాసరావు పల్లి | చింతలపూడి | టీడీపీ |
| 11 | సువ్వాడ వనజాక్షి | నెల్లిమర్ల | టీడీపీ |
| 12 | వడగల వీర వెంకట బుచ్చిరాజు | రాజమండ్రి రూరల్ | జనసేన |
| 13 | విజయ నలుకుర్తి | తెనాలి | టీడీపీ |
| 14 | యోగానంద్ కటికే | గిద్దలూరు | టీడీపీ |

**2. ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్**

| | | | |
|---|---|---|---|
| 1 | అబ్బూరి రమేష్ నాయుడు | ఆత్మకూరు | టీడీపీ |
| 2 | చెన్నకేశవులు గోన | గిద్దలూరు | టీడీపీ |
| 3 | దివ్వెల మధు బాబు | తెనాలి | జనసేన |
| 4 | జె. నాగముని | పాణ్యం | టీడీపీ |
| 5 | మోహన్ జగదీష్ బాబు పమ్మి | శ్రీకాకుళం | టీడీపీ |
| 6 | నాగరూరు రాఘవేంద్ర | కర్నూలు | బీజేపీ |
| 7 | పోకురి రాంబాబు | కందుకూరు | టీడీపీ |
| 8 | ప్రసాద్ రెడ్డి అన్నారెడ్డి | పులివెందుల | టీడీపీ |
| 9 | రామదేవి పెండ్యాల | పోలవరం | టీడీపీ |
| 10 | సాయిబాబు కామినేని | చిలకలూరిపేట | టీడీపీ |
| 11 | శ్రీహరి తిరుమలశెట్టి | పర్చూరు | టీడీపీ |
| 12 | సుహాసిని చీకటి | నెల్లిమర్ల | టీడీపీ |
| 13 | వెణమ్మ బేరా | అనపర్తి | టీడీపీ |
| 14 | ఉయ్యాల శ్రీనివాస్ | చిత్తూరు | జనసేన |

**3. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీఐడీసీఎల్)**

| | | | |
|---|---|---|---|
| 1 | బాలభారతి మట్టపర్తి | గన్నవరం(తూ.గో) | టీడీపీ |
| 2 | జలకం రాజారావు | విజయవాడ సెంట్రల్ | టీడీపీ |
| 3 | కటారి రమణయ్య | ఆత్మకూరు | టీడీపీ |
| 4 | మనోజ్ కుమార్ భీమిశెట్టి | కర్నూలు | టీడీపీ |
| 5 | పండితి మల్హోత్రా | మైదుకూరు | జనసేన |

**4. ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ**

| | | | |
|---|---|---|---|
| 1 | బివిఎస్ వర్మ | అనకాపల్లి | బీజేపీ |
| 2 | లీలావతి గుండాల | గూడూరు | టీడీపీ |
| 3 | మన్రిపాటి పూర్ణచంద్రుడు | ఇచ్ఛాపురం | టీడీపీ |
| 4 | మేకల రామయ్య | పొన్నూరు | జనసేన |
| 5 | ముత్యాల వెంకటేశ్వరరావు | ఉంగుటూరు | టీడీపీ |
| 6 | సాకే యశోద | పుట్టపర్తి | టీడీపీ |
| 7 | యుజి వెంకటేశ్వర్లు | పెనుకొండ | టీడీపీ |
| 8 | విజయ్ కుమార్ దొండపాటి | మైలవరం | టీడీపీ |

**5. ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్**

| | | | |
|---|---|---|---|
| 1 | అప్పారావు పందూరి | రాజమండ్రి రూరల్ | టీడీపీ |
| 2 | భీమబత్తుల సత్యనారాయణ | కాకినాడ రూరల్ | టీడీపీ |
| 3 | దలిపర్తి వేమన్న | రాజమండ్రి రూరల్ | టీడీపీ |
| 4 | కె. నాగేంద్ర | అనంతపురం అర్బన్ | జనసేన |
| 5 | కె. వెంకట సుబ్బయ్య | తాడిపత్రి | టీడీపీ |
| 6 | లక్ష్మీకనకదుర్గ కొడేటి | ఆచంట | టీడీపీ |
| 7 | లక్ష్మీ భీమవరపు | ఉంగుటూరు | టీడీపీ |
| 8 | మాదాపకుల శ్రీనివాస్ రావు | దర్శి | బీజేపీ |
| 9 | పి. బి. వి. సుబ్బయ్య | కర్నూలు | జనసేన |
| 10 | పి. భావన | మదనపల్లె | టీడీపీ |
| 11 | పిడతల నెమిలయ్య | దర్శి | టీడీపీ |
| 12 | సత్యవతి జీడీమళ్ల | తిరువూరు | టీడీపీ |
| 13 | సుధాకర్ కమ్మరి | డోన్ | టీడీపీ |
| 14 | స్వర్ణ గుడి | రాయచోటి | టీడీపీ |
| 15 | విజయ కుమారి మచ్చారప | మండపేట | టీడీపీ |

**6. నాటక అకాడమీ**

| | | | |
|---|---|---|---|
| 1 | అంబటి టవిటినాయుడు | కురుపాం | టీడీపీ |
| 2 | అంద్రయ్య మందపాటి | బాపట్ల | టీడీపీ |
| 3 | అన్నపూర్ణ పెంకే | రామచంద్రాపురం | టీడీపీ |
| 4 | బి. అంజలి దేవి | గుంతకల్ | టీడీపీ |
| 5 | గణపతి కళ్లేపల్లి | విశాఖపట్నం సౌత్ | టీడీపీ |
| 6 | గంగాదేవి చెల్లుబోయిన | గన్నవరం (ఈస్ట్ గోదావరి) | టీడీపీ |
| 7 | గంగాలపల్లి వెంకట రమణ | రాజమండ్రి | జనసేన |
| 8 | గిరిబాబు | పూతలపట్టు | టీడీపీ |
| 9 | ఇనాడ దుర్గాప్రసాద్ | విజయవాడ వెస్ట్ | బీజేపీ |
| 10 | జ్యోతి రేఖ | విశాఖపట్నం ఈస్ట్ | టీడీపీ |
| 11 | కామేశ్వర్ ఆర్. డక్కట | ఇచ్ఛాపురం | టీడీపీ |
| 12 | కొట్టవారి శివపార్వతి | గుంటూరు | జనసేన |
| 13 | లూవినా మేరీ టి | శ్రీకాళహస్తి | టీడీపీ |
| 14 | మద్దాల యేసుపాదం | రాజానగరం | జనసేన |
| 15 | మాగంటి వెంకట సుబ్రహ్మణ్య రత్నాకర శాస్త్రి | గుంటూరు వెస్ట్ | జనసేన |
| 16 | ఒబులరెడ్డి బొమ్మిరెడ్డి | దర్శి | టీడీపీ |
| 17 | పద్మ బండెల | రాజోలు | టీడీపీ |
| 18 | పాపారావు నర్సుశెట్టి | దర్శి | టీడీపీ |
| 19 | పార్థిభ భారతి కావలి | రామచంద్రాపురం | టీడీపీ |
| 20 | ఎస్.డి.ఏ. లక్ష్మీ వెలిగట్ల | నిడదవోలు | టీడీపీ |
| 21 | స్వప్న పైడిపాముల | అవనిగడ్డ | టీడీపీ |
| 22 | వెంకట కృష్ణ కలగర | తణుకు | టీడీపీ |
| 23 | విజయనిర్మల పెముల | కొండేపి | టీడీపీ |
| 24 | విశ్వేశ్వరరావు బండారుపల్లి | నరసరావుపేట | టీడీపీ |
| 25 | విలియం కెరీ పల్లా | పాయకరావుపేట | టీడీపీ |

**7. ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | అబ్దుల్ సలీమా | విశాఖపట్నం వెస్ట్ | టీడీపీ |
| 2 | అప్సిరి సయ్యద్ | రాజమండ్రి సిటీ | టీడీపీ |
| 3 | భక్తర్ షేక్ | మడకశిర | టీడీపీ |
| 4 | హసీం బేగ్ | మచిలీపట్నం | టీడీపీ |
| 5 | ఖలీల్ అహ్మద్ | నంద్యాల | టీడీపీ |
| 6 | మస్తాన్ బీ | రాయచోటి | టీడీపీ |
| 7 | మహ్మద్ ఇబ్రహీం | మంగళగిరి | టీడీపీ |
| 8 | ముంతాజ్ బేగం షేక్ | నిలదవోలు | టీడీపీ |
| 9 | రహీంబాబు షేక్ | కాకినాడ సిటీ | టీడీపీ |
| 10 | సల్మా షరీన్ షేక్ | ఆత్మకూరు | టీడీపీ |
| 11 | షబీనా మహ్మద్ | భీమవరం | టీడీపీ |
| 12 | షంషుద్దిన్ షేక్ | పర్చూరు | టీడీపీ |
| 13 | షేక్ జాకీర్ హుస్సేన్ | తెనాలి | జనసేన |
| 14 | సయ్యద్ బాషా | విజయవాడ ఈస్ట్ | బీజేపీ |
| 15 | సయ్యద్ సాదిక్ | మార్కాపురం | జనసేన |

**8. ఏపీ స్టేట్ అగ్రికల్చరల్ మిషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు | అమలాపురం | జనసేన |
| 2 | చంద్ర మౌళి కోర్శిక | నిడదవోలు | టీడీపీ |
| 3 | చంద్రమోహన్ సురాడ | ఇచ్ఛాపురం | టీడీపీ |
| 4 | కృష్ణమూర్తి మస్తాటి | కదిరి | టీడీపీ |
| 5 | లక్ష్మీదేవి వడ్డు | పాణ్యం | టీడీపీ |
| 6 | నాగలక్ష్మి కడాలి | ఆచంట | టీడీపీ |
| 7 | రామకృష్ణ నాగినేని | అద్దంకి | టీడీపీ |
| 8 | రామారావు యామిని | గురజాల | టీడీపీ |
| 9 | సాదు దిలీప్ | చిత్తూరు | టీడీపీ |
| 10 | శనివరపు కృష్ణ సుమన్ | పామర్రు | జనసేన |

**9. ఏపీ గ్రంథాలయ పరిషత్**

| | | | |
|---|---|---|---|
| 1 | కట్నం విశాల లక్ష్మి | తణుకు | జనసేన |
| 2 | లక్ష్మీరెడ్డి తిప్పిరెడ్డి | మైదుకూరు | టీడీపీ |
| 3 | మునస్వామి | కుప్పం | టీడీపీ |
| 4 | నాగేశ్వరరావు ఈపూరి | పెదకురపాడు | టీడీపీ |
| 5 | సక్కుకుమారి ముమ్మడి | దెందులూరు | టీడీపీ |
| 6 | శ్రీరాం మూర్తి సిరిగిరిశెట్టి | చోడవరం | టీడీపీ |

**10. ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్**


| | | | |
|---|---|---|---|
| 1 | జగన్నాథరెడ్డి బోరెడ్డి | పులివెందుల | టీడీపీ |
| 2 | కిష్టయ్య | ఆదోని | టీడీపీ |
| 3 | ముత్యాల ప్రియ సౌజన్య | రాజమండ్రి సిటీ | జనసేన |
| 4 | రామలింగేశ్వరరావు లింగమనేని | పామర్రు | టీడీపీ |

**11. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | ఏ.ఎం. రంగనాథ్ | పలమనేరు | టీడీపీ |
| 2 | దాసరి సత్యనారాయణ | పెడన | జనసేన |
| 3 | హరిప్రసాద్ బాలిశెట్టి | కడప | టీడీపీ |
| 4 | వెంకట అజయ్ కుమార్ పుత్తా | నెల్లూరు సిటీ | టీడీపీ |

## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

*- గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు*



విశాఖపట్నం (చైతన్య రథం): ప్రజాధనంతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాఖ (పిచ్చి ఆసుపత్రి)గా మార్చాలని గోవా గవర్నర్ పి అశోక్ గజపతి రాజు సలహా ఇచ్చారు. క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడారు. "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచే శాను. అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు. కానీ, గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది. అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది. ఈ ప్యాలెస్‌ను ఏం చేయాలని ప్రభుత్వం ప్రజలను అడుగు తోంది. దానిని పిచ్చి ఆసుపత్రి చేస్తే మంచిదని నా ఉచిత సలహా. కనీసం దానిని కట్టిన దుర్మార్గులకి ఆ సముద్ర గాలి తగులుతుంది. ఆ భవనాల ద్వారా ఎలాంటి ఆదా యం రాదు. ప్రజాధనాన్ని ప్రజా హితం కోసం వాడాలి. మన అందరినీ ఇబ్బంది పెట్టారు. మనో ధైర్యంతో నిలబడాలి. లొంగిపోకూడదు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలిన వారికి మనమేం విలువ ఇస్తున్నామో ఆలోచించాలి. మన వీర సైనికులు ప్రపంచానికి మన సత్తా చూపించారు. అన్ని దేశాలకు ఒక పాఠం నేర్పించాం" అని అశోక్ గజపతిరాజు అన్నారు.

**పర్యాటకులను ఆకట్టుకునేలా**

## విశాఖలో గాజు వంతెన సిద్ధం

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖలో మరికొద్ది రోజుల్లో గాజు వంతెన పర్యాటకులకు థ్రిల్ పంచనుంది. మహా విశాఖ ప్రాంత నగరాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కైలాసగిరిపై 55 మీటర్ల పొడవు కలిగిన గాజు వంతెన నిర్మాణం పూర్తయింది. ఇది దేశంలోనే అతి పొడవైనది. ఒకేసారి 100మంది నిలబడే సామర్థ్యంతో దీనిని నిర్మించినా.. భద్రత దృష్ట్యా ఒకసారికి కేవలం 40మందికి మాత్రమే అనుమతిస్తారు. దీనిపైకి ఎక్కిచూస్తే చుట్టూ ఎత్తయిన కొండలు, కింది భాగంలో లోయ, కనుచూపు మేరలో సాగరం కనిపిస్తాయి. గాల్లో తేలియాడుతున్నట్లు, కొత్త లోకంలో విహరిస్తున్న భావన పర్యాటకులకు కలగడం ఖాయం. పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం –ఆ దిశగా వేస్తోన్న అద్భుత అడుగుల్లో ఇదొకటనే చెప్పాలి.

## తితిదే ఆస్పత్రుల్లో సేవకు భక్తులకు అవకాశం: చైర్మన్ నాయుడు



తిరుమల (చైతన్య రథం): తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లకు టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవో శ్యామలరావుతో కలిసి మాట్లాడారు. భక్తులకు మరింత రుచికరమైన ఆహారం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గతంలో క్యాంటీన్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని గుర్తు చేశారు. తితిదే ఆధ్వర్యంలోని ఆస్పత్రుల్లో సేవ చేసేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్టు బీఆర్ నాయుడు తెలిపారు. ఆస్పత్రుల్లో సేవ చేయాలనుకునే భక్తులకు 'శ్రీవారి సేవ ట్రైనర్' పేరుతో మూడ్రోజులపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఈ సేవ చేయడానికి వచ్చే భక్తులకు కనీసం డిగ్రీ విద్యార్హత ఉండాలని చెప్పారు. సేవకులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. తిరుపతిలోని స్విమ్స్, బర్డ్ ఆసుపత్రుల్లోనూ వారి సేవలు వినియోగించుకుంటామన్నారు. విదేశాల నుంచి చాలామంది భక్తులు శ్రీవారి సేవకు ముందుకొస్తున్నారని, ఎన్నారై భక్తుల సేవలు కూడా వినియోగించుకుంటామని తెలిపారు.




# కారణజన్ముడు సీఎం చంద్రబాబు

## నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపు

పార్వతీపురం, (చైతన్యరథం): థింక్ గ్లోబల్లీ... యాక్ట్ లోకల్లీ..గా నిరుద్యోగ యువత ఆలోచించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలల్లో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత నైపుణ్యం పెరుగుతుందని తద్వారా జీవిత గమ్యాన్ని చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఊళ్ళోనే ఉద్యోగం కంటే బయటకు వెళ్లి ఉద్యోగం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పొందుతారని



తెలిపారు. అమెరికా అభివృద్ధి చెందడానికి బయటి దేశస్థులే కారణమని ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు. అలిపిరి బాంబు దాడిలో 9 అడుగులు ఎత్తున వాహనం ఎగిరి పడినప్పటికీ అతి సాధారణంగా లేచి వచ్చేసారని ఆయన కారణజన్ముడు అనేదానికి అదే నిదర్శమని పేర్కొన్నారు. కొంతమంది గులకరాళ్లు, కోడికత్తితో డ్రామాలాడారంటూ పరోక్షంగా వైసీపీ అధినేత జగన్‌ను విమర్శించారు. ఈ జాబ్ మేళాలో నిరుద్యోగులు అందరూ నియామక పత్రాలతో ఇళ్లకు సంతోషంగా వెళ్లాలని ఆకాంక్షించారు. తాను మొదట్లో కేవలం 4000 జీతంతోనే ఉద్యోగంలో చేరానని ఆ తర్వాత అంచలంచెలుగా ప్రైవేట్ కంపెనీలో ఉన్నత స్థానం సంపాదించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్లో అత్యంత కఠిన ప్రదేశాల్లో ఉద్యోగం చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ చంద్ర కంపెనీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కాలేజ్ కరస్పాండెంట్, కళాశాల సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

## శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహా యనిధి నిరు పేదలకు భరోసా కల్పిస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి జంక్షన్‌లో బుధవారం టీడీపీ సీనియర్ కార్యకర్త రమణమూర్తి సతీమణి పుష్పలతకు సీఎం సహాయనిధి ఎల్‌వోసీ నీ ఎమ్మెల్యే అందజేశారు. పుష్పలత తన కొన్నాళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. 41 ఏళ్లుగా టీడీపీ కార్యకర్తగా ఉన్న రమణమూర్తి ఎమ్మెల్యేను కలసి తన సమస్యను విన్నవించుకోగా, ఎమ్మెల్యే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆయన తక్షణమే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, అటువంటి పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాకాణి బీసీలు, దళితులను మాత్రమే కాల్చుకు తింటారు

## మాజీమంత్రిపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే సోమిరెడ్డి, ఆయన చీమలకు, దోమలకు అపకారం చేయరని ఎద్దేవా

పొదలకూరు, (చైతన్యరథం): పొదలకూరు పీఏపీఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది. పీఏసీఎస్ అధ్యక్షుడిగా తలచీరు మస్తాన్ బాబు, డైరెక్టర్లుగా కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, గంటా మల్లికార్జున యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గానికి ఎమ్మెల్యే సోమిరెడ్డితో పాటు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, ఏపీ కనీస వేతన బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, జనసేన నియోకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ పరిశీలకులు దావా పెంచలరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య, మనుబోలు పీఏసీఎస్ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, టీపీ గూడూరు పీఏసీఎస్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదట ఆర్టీసీ బస్టాండ్ నుంచి పీఏసీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన భారీ సభలో సోమిరెడ్డి మాట్లాడారు. గతంలో నెల్లూరు జిల్లా రాజకీయాలు ఎంతో హుందాగా జరిగేవన్నారు. తమ శ్రీనివాసమహల్‌ను అప్పట్లో ఏసీ సుబ్బారెడ్డి, బెజవాడ గోపాల్ రెడ్డి ప్రారంభించారన్నారు. 1968లోనే తన తండ్రి అల్లీపురంలో ఇల్లు కట్టించారన్నారు. ఈ రోజుకీ అదే ఇంట్లో ఉంటున్నామన్నారు. రావుల అంకయ్య గౌడ్ ఆర్థిక సాయంతో ఇల్లు కట్టించుకున్న పెద్ద మనిషి వైసీపీ క్రిమినల్ నేత తన స్థాయి కాదని మాట్లాడడం విడ్డూరమేమీ కాదన్నారు. నిజంగా ఆ స్థాయి కాదన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో, జిల్లా కోర్టుల్లో తాను దొంగతనాలు చేయలేనన్నారు. ఉన్న ఆస్తులు అమ్ముకున్నామని, ఊరోళ్ల డబ్బుతో కరోనా హౌస్ కట్టుకోలేదన్నారు. పొదలకూరు అభివృద్ధి మొత్తం టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. కండలేరు ఎడమకాలువ లిఫ్ట్, సోమశిల దక్షిణ కాలువ, సామాజిక ఆరోగ్య కేంద్రం, మెగా మినరల్ వాటర్ ప్లాంటు, ఐటీఐ నిర్మాణం అన్నీ టీడీపీ హయాంలోనే జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి సీఎస్ఆర్ నిధులు రూ.92 లక్షలు ఖర్చు పెట్టి వసతులు కల్పించామన్నారు. ఏడు మండలాల ప్రజలు డయాలసిస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. డయాలసిస్ సెంటర్‌లో 5 బెడ్లు మంత్రి సత్యకుమార్ మంజూరు చేయిస్తే, సెయిల్‌కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్‌తో మరో మూడు బెడ్లు ఏర్పాటు చేయించానన్నారు. ఇనుకుర్తి రోడ్డుకు రూ.1.25 కోట్లు మంజూరు చేయించామన్నారు. మండలంలో సీసీ రోడ్లకు రెండు విడతలుగా రూ.2.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రూ.60 లక్షలతో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు నిర్మించామన్నారు. రూ.18 లక్షల సీఎస్ఆర్ ఫండ్ తో హాస్టళ్లలో మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించామన్నారు. 18ఆర్ కాలువ కల సాకారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నానన్నారు. పొదలకూరులోని డీఎన్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలను సీఎస్ఆర్ నిధులతో మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నంలోనూ ఉన్నామన్నారు. నిత్యం తనపై తిట్లపురాణం చదివేవారు రాజకీయంగా భిక్ష పెట్టిన పొదలకూరు మండలంలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఒక్క పని చేయలేకపోయారన్నారు. అభివృద్ధి ఎవరు చేస్తున్నారో పొదలకూరు మండల ప్రజలు గుర్తించాలన్నారు. రుస్తుం మైన్, మొగళ్లూరు, దేగపూడి మైన్లను ఎత్తేసినందుకు, మరుపూరులో 57 ఎకరాలను కోటీశ్వరుల పేర్లతో రాసినందుకు, సూరాయపాళెంలో 36 ఎకరాల భూములు అన్యాక్రాంతం చేసినందుకు పొదలకూరు ప్రజలు ఆయనకు ఓట్లు వేసి ఆశీర్వదిస్తున్నారా అని ప్రశ్నించారు. అప్పట్లో వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన మస్తాన్ బాబుతో పాటు ఆయన కుటుంబానికి నరకం చూపించారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన ఉదయగిరి నారాయణను ఎస్సీ కరీముల్లా హత్య చేస్తే ఆయన మృతదేహాన్ని 70 మంది పోలీసులతో బలవంతంగా దహనం చేయించి ఆనవాళ్లు లేకుండా చేసేశారన్నారు. అన్ని కష్టాలు పడిన తర్వాత కూటమి ప్రభుత్వ పాలన వచ్చిందన్నారు. ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు.


వ్యవసాయం పూర్వవైభవం సంతరించుకుంటోందన్నారు. మళ్లీ డ్రోన్లు, స్ప్రేయర్లు, గ్రాస్ కట్టర్లు, రొటావేటర్లు, కల్టివేటర్లు తదితర వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై రైతులకు అందుబాటులో వచ్చాయి సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 డ్రోన్లను సబ్సిడీపై అందించామన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి పథకాలు అందిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో మాదిరిగా అధికార పార్టీ వాళ్లకే పథకాలు అనే ఆంక్షలను మేం పెట్టలేదన్నారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నానన్నారు. 1987లో తన మొదటి రాజకీయ పదవి పెద్దచెరుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా మొదలయిందన్నారు. అదే ఏడాది సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికయ్యానని ఆ వెంటనే అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం దక్కిందని వివరించారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీగా చేసిన వారికి నరకం చూపించారన్నారు. అక్రమ కేసులతో అన్యాయంగా జైలుకు పంపారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 50 మంది అక్రమ కేసులతో జైలుజీవితం గడిపారన్నారు.




అమాయకుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయన్నారు. కూటమి పాలనలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయన్నారు. తనపై 18 అక్రమ కేసులు బనాయించిన పెద్దమనిషి చీమకు కూడా ద్రోహం చేయరంట అని ఎద్దేవా చేశారు. నిజమే కాకాణి గోవర్ధనరెడ్డి చీమలు, దోమలకు అన్యాయం చేయరన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులకే చేస్తారన్నారు. అప్పట్లో నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు ఊళ్లో కనిపించకుండా పోయాడని రుస్తుం మైన్ కేసు నమోదు కాగానే చింతామణిలో 57 రోజులు గడిపారని వెల్లడించారు. మరో 87 రోజులు అరణ్యవాసం(జైలు)లో ఉన్నారన్నారు. జిల్లాలో జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి 204 రోజులు కనిపించకుండా తిరిగిన వ్యక్తికి రెండో పీహెచ్‌డీ ఇవ్వాలని విమర్శించారు.

# పేదల పాలిట సంజీవిని.. సీఎం సహాయ నిధి

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు, (చైతన్యరథం): ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 22 మంది లబ్ధిదారులకు 8లక్షల 58వేల 189రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి భరోసా కల్పించారు. అలాగే 10లక్షల 50వేల రూపాయల విలువైన రెండు ఎల్‌వోసీలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేదవారికి ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే ఇప్పటివరకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 3కోట్ల 20 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించే విషయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిలా ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత మంది అవసరార్థులకు ఆర్థిక సాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా అనారోగ్యంతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనివంటిదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్‌తో ఎంతోమంది బాధితుల జీవితాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నామన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. తమ అనారోగ్య పరిస్థితులను వివరిస్తూ ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతులందించిన వారికి త్వరితగతిన సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి చూపుతోన్న చొరవ ప్రశంసలు అందుకుంటోంది.



## శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

### పాల్గొన్న కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, (చైతన్యరథం): దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దేవాలయం వీదిలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో బుధవారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వెత్సా మురళి, డైరెక్టర్లు ప్రగలపాటి అరుణ్ కుమార్, చిరుకూరి శ్రీనివాసరావు, ఓలేటి సత్య, వంకాయల కృష్ణ, మందపాటి సూర్యనారాయణమూర్తి, చొడిపల్లి సత్యవతి, పంది లక్ష్మి, అటవ మధు శ్రీ, మాతా దీప్తి లచేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ మురళి, గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

అనంతపురం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ గ్రౌండ్స్, ఇంద్రప్రస్థ వద్ద సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌లు పాల్గొననున్నారు. బుధవారం సాయంత్రం ఈ ఏర్పాట్లను



ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ అబ్జర్వర్ కోవెలమూడి నాని, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం బావుందా

### విద్యార్థులను అతిగి తెలుసుకున్న మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం గోనిమేకలపల్లి ఎంపీపీ పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.



# సూపర్ సిక్స్ హామీలు.. అమల్లో సూపర్ హిట్

## ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శిరీషాదేవి

రాజవొమ్మంగి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం స్త్రీ శక్తి పథకంలో మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం విజయోత్సవ సభను మండల కార్యదర్శి ఎం. కేశవ్ అధ్యకతన నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తక్కువ కాలంలో పారదర్శకంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందిందన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల తమ ప్రభుత్వానికి అమోఘమైన సదభిప్రాయం ఉందన్నారు. ఈ క్రమంలో మహిళల కోసం ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాల్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుంద న్నారు. దీనిలో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా దీపం పథకంలో సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అలాగే తల్లికి వందనం పథకంలో భాగంగా చదువుతున్న ప్రతి విద్యార్థి, విద్యార్థినుల తల్లుల బ్యాంకు ఖాతాలో రూ. 13000/–లు చొప్పున వేసిన ఘనత తమదన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడతగా రూ. 7000/–లు జమ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మహిళల మోముల్లో ఆనందోత్సాహాలు నింపడం కూటమి పార్టీకే చెల్లిందన్నారు. ప్రస్తుతం ఉచిత బస్సు పథకంలో రోజుకి 18 లక్షల మంది మహిళలు దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. మహిళలు ఈ పథకం ద్వారా చాలా ఆదా పొందుతున్నారని పేర్కొన్నారు. ఉచితబస్సు పథకం పై క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు త్వరలో ఈ పథకం లబ్ధిపొందేలా స్మార్ట్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. అలాగే నిరుద్యోగులు కోసం డీఎస్సీ నియామకం చేపట్టిన విధానంపై వివరించారు. రాష్ట్రానికి తీసుకువచ్చిన పరిశ్రమలు ఎహిళలు అందరూ పారిశ్రామిక వేత్తలుగా చేసే బృహత్తర ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. మహిళామూర్తుల కోసం ప్రత్యేకంగా రాయితీలు అందిస్తుంది కూటమి ప్రభుత్వం అన్నారు. సామాజిక ఫించన్లు గత ప్రభుత్వం కంటే ఎక్కువగా పెంచి మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అందని వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని వారిని ఆయా సచివాలయాల్లో మరలా దరఖాస్తు చేసుకుంటే లబ్ధిపొందేలా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తాను స్వంతంగా తన ఆర్థిక వనరులతో చేసిన పలు మేలుకరమైన సేవలు పై వివరించారు. అసత్య ప్రచారాలు చేసే ప్రతిపక్షం పార్టీ పై నిప్పులు కురిపించారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు



మాట్లాడుతూ మహిళలు కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కోసం క్షుణ్ణంగా వివరించారు. అలాగే కొందరు మహిళా లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలపై స్వీయ అనుభూతిని వ్యక్త పరిచి ఆనందం వ్యక్తపరిచారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ముందుకు సాగేలా చేస్తున్న కూటమిప్రభుత్వం పై అభినందన జల్లు కురిపించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు మండల పార్టీ నాయకులు గొల్లపూడి పెద్దిరాజు, క్లస్టర్ ఇంచార్జి ముప్పన కేశవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజి స్వప్న కుమారి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపీటీసీ సత్తిబాబు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, డైరెక్టర్లు జి. మాణిక్యం, కేసిరెడ్డి శివ, తెదేపా మండల నాయకులు మాకాడ బుల్లమ్మ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, కార్యదర్శి సాగిన దేవి, కోశాధికారి కోసూరి లక్ష్మి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె.వరలక్ష్మి, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, అడ్డతీగల అధ్యక్షుడు బూర్లె హరిబాబు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వై. నిరంజనీదేవి, మాజీ ఎంపీపీలు ప్రభ, రెడ్డి రమణ, మాజీ ఎంపీటీసీలు డి. చిన్నతల్లి, సావిత్రి, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, భాజపా మండలం అధ్యక్షులు తాము సూరిబాబు, మారిశెట్ల వెంకటేశ్వరరావు, సుమారు నాలుగు వేల మంది మహిళలు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఘనంగా శేరికల్వపూడి సహకార సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



గుడ్లవల్లేరు, (చైతన్యరథం): రైతాంగ సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలం సేరి కల్వపూడి గ్రామ పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్ డైరెక్టర్లుగా వెంకటేశ్వరరావు, అనురాధ బుధవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన సహకార సంఘాల కమిటీలు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి అన్ని విధాలను కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి ఆర్థిక ప్రగతికి చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్ ను కూటమ నాయకులు గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, జంగం మోహన్ రావు, బసరాజు బాపయ్య చౌదరి, సాయన పుష్పావతి, కోరుతున్నాం చలసాని గోపాలకృష్ణ, పొట్లూరి ఈశ్వరరావు, వీరమాచినేని శివప్రసాద్, కొడాలి రామరాజు,యుగంధర్, నాగేశ్వరరావు, పోలవరపు వెంకటరావు, బుర్ర నాగేశ్వరరావు, రంగబాబు, పామర్తి సత్తిబాబు, పిచ్చిఈశ్వర్ రావు, ఈడేమోహన్, తాతారావు, పరంధామయ్య, సత్తార్, పేర్ని జగన్, గరికపాటి బాలాజీ, నిమ్మగడ్డ సత్యసాయి, సురేంద్ర, కాంతారావు, అట్లూరి స్వరూప్, నవాబు,బుర్ర మధుసూదన్ రావు, తోట మల్లి, అంకాలు, రంగబాబు, నాగేంద్రబాబు, బాబి, బాలాజీ, అమర్, చినబాబు, గొర్రిపత్తి సుబ్బారావు,లింగం చిట్టి బాబు గ్రామ టీడీపీ నాయకులు లోకల్ నాయకులు: పొట్లూరి ఈశ్వరరావు, చలసాని శ్రీధర్, గోగులమూడి సాయిరాం, బండి వీరనారాయణ, మద్దాల రాజారావు, కాటూరు గంగాభవాని, కాటూరి కిషోర్, పలువురు రైతులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## రాయల ఉత్సవాలపై అధికారులతో మంత్రి సవిత సమీక్ష

పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు టూరిజం అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా టూరిజం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ముఖ్యంగా గొల్లపల్లి రిజర్వాయర్‌లో బోటింగ్, రెస్టారెంట్ అతిథి గృహం నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపాలని, అదేవిధంగా పెనుకొండ కొండపైకి వెళ్లే రహదారి వద్ద టూరిజం రెస్టారెంట్ నిర్మాణానికి శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాల గురించి టూరిజం అధికారులతో చర్చించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి పథకం గురించి పనుల పురోగతి గురించి చర్చించడం జరిగింది. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి పథకం కింద పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని తాగునీటి సమస్య ఎక్కడ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా జిల్లా డీఈఓతో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం గురించి చర్చించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా పథకాల గురించి ఆరా తీశారు.

# ఘనంగా స్త్రీశక్తి పథకం విజయోత్సవం

## వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు, (చైతన్యరథం): మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని మాజీమంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వెల్లడించారు. అదేవిధంగా తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి మరిన్ని సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం హామీ ప్రకారం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ విజయాలను పురస్కరించుకుని వేమూరులోని ఎన్టీఆర్ పుర వేదిక వద్ద విజయోత్సవ సభ జరిగింది. నక్కా ఆనందబాబు మాట్లాడుతూ లి మహిళల సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువత, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ వంటి 5 రకాల బస్సుల్లో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఈ పథకం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వం ఏటా సుమారు 1,942 కోట్లు ఖర్చుచేసి ఈ పథకాన్ని కొనసాగిస్తున్నామన్నారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, గ్రామీణ మహిళలు ఎక్కువగా లాభపడతారన్నారు.

ఈ విజయోత్సవ సభలో వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి లివేలాది మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలులి పాల్గొని సభను విజయవంతం చేశారు. తల్లికి వందనం, బాలికల విద్యకు ప్రోత్సాహం, దీపం 2తో ప్రతి కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి, పేద కుటుంబాల బాలికలకు ఆర్థిక భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పెంపు, అంగన్వాడీ కార్యకర్తలకు సమయానికి జీతాలు, మహిళల స్వయం ఉపాధి కోసం ఎమ్మెస్ఎమ్ఈ పార్కులు, ఎస్‌హెచ్‌జీలకు భారీ రుణ సదుపాయాల కల్పించామన్నారు.

# నెల్లూరులో 40 ఏళ్లుగా మిలాదున్నబీ శాంతియుత ర్యాలీ

## వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): మొహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని నెల్లూరులో జరగబోవు శాంతియుత ర్యాలీపై నెల్లూరు నగరంలోని కోటమిట్టలోని గల యూసుఫియా మసీదు నందు మత పెద్దలతో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమీక్షించారు. కార్యక్రమం నిర్వహించేందుకు కావలసిన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయ సహకారాలు అధికారులతో మాట్లాడి సమన్వయం చేశారు. అలాగే వారికి కావాల్సిన ఇతర సౌకర్యాల కోసం వ్యక్తిగతంగా సహాయం చేశారు. సమీక్ష అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత 1500 ఏళ్లగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచం దీనిని పండుగలు జరుపుకుంటున్నారని అన్నారు. ప్రవక్త జీవితం శాంతి, కారుణ్యం, దానం, సమానత్వం, సమాజంలో మార్పు తోనే సాగిందని అన్నారు. నెల్లూరులో 40 ఏళ్ల నుంచి ఈ పర్వదినాన శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తారని, శాంతి ర్యాలీలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎవరి పండుగలు వచ్చినా ఒకరిని ఒకరం ప్రోత్సహించుకోవాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహనం ఓపికతో ఉండాలని కోరారు. అందరికీ భోజన, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని, ప్రభుత్వం తరఫున అలాగే మా వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. మంత్రి పొంగూరు నారాయణ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, నన్నే సాహెబ్, రియాజ్, హయాత్ భాష, ఖలీల్, జాఫర్ మొహిద్దీన్, కాలేశా, ఇక్బాల్, ఉస్మాన్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడి

రాయదుర్గం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం 15 ఏళు పరిపాలనలో ఉంటేనే పూర్తిస్థాయిలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ హామీల్లో 5 హామీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అనంతపురంలో ఈనెల 10న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పలువురు టీడీపీ నేతలతో కలిసి ఆయన సభ మైదానంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతపురంలో ఒక చారిత్రాత్మక సభ జరగబోతోందన్నారు. గత ఎన్నికల్లో 164స్థానాలు గెలవడం ఒక చరిత్ర అయితే... 15నెలల్లో హామీలు నెరవేర్చడం ఇంకో చరిత్రన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. మూడు లక్షలకు పైగా జనాభాతో అనంతలో ఏర్పాటు చేయబోతున్న సభకు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, అహుడా చైర్మన్ టిసి వరుణ్, టీడీపీ నేత పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం!

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి



కోవూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే గుంతల మయంగా వున్న రోడ్లను బాగు చేస్తామన్న ఎన్నికల నాటి హామీని ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం యల్లాయపాలెంగ్రామంలో 1 కోటి 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. యల్లాయపాళెం గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ఆమె ప్రారంభించారు. అనంతరం 40 సంవత్సరాల నుంచి నిర్మాణానికి నోచుకోని 65 లక్షలతో దాసరి పాళెం వద్ద మెయిన్ రోడ్డు, 10 లక్షలతో ముస్లిం కాలనీలో సీసీ కం బీటీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలల కాలంలో కొడవలూరు మండలంలో 3 కోట్ల 45 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఆమె వివరించారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ప్రజలకు యిచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. యల్లాయపాలెం పంచాయితీ పరిధిలోని రామాపురంలో గుంతల మాయమై వున్న రోడ్డును 10 లక్షల రూపాయలతో పునర్నిర్మాణం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 10 లక్షల ఎంపీ లాడ్స్ ద్వారా యల్లాయపాళెం గ్రామ స్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే ప్రస్తావించారు. పాటూరు - యల్లాయపాళెంల మధ్య అధ్వానంగా వున్న రోడ్డు నిర్మాణానికి 40 లక్షలతో ప్రతిపాదనలు పంపివున్నామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. పల్లెపండుగ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ఆమె కృతజ్ఞతలు తెలియ చేసారు. అధికారులతో సమన్వయం చేసుకొని పెన్షన్, రేషన్ కార్డులు తదితర స్థానిక సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని కోరారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తలపెట్టిన పి4 కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం అవసరమని నిరు పేదలను గుర్తించి వారికి సహాయ పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు సూచించారు. గత ప్రభుత్వ అస్పష్ట, అసమర్ధ నిర్ణయాల కారణంగా అర్హులకు సకాలంలో ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించలేక పోతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ కేతు వెంకటరమణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీ గరికపాటి రాజా, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర, భూలోకం విజయ్ కుమార్ క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



# మార్కాపురంలో మ్యాజిక్ డ్రైన్స్‌కు శంకుస్థాపన

## పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం):ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మ్యాజిక్ డ్రైన్స్ వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపం తలెత్తదన్నారు. నీళ్లు ఎప్పటికప్పుడు భూమిలో ఇంకిపోతాయని తద్వారా గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగి బోర్లు సైతం రీఛార్జ్ అవుతాయన్నారు. సాధారణంగా ఒక గ్రామానికి సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి కోట్లాది రూపాయలు అవసరమని కానీ ఈ మ్యాజిక్ డ్రైన్స్ అతి తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో డ్వామా సంచాలకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# పొదలకూరుకు కాకాణి చేసింది శూన్యం

## పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు

పొదలకూరు, (చైతన్యరథం): వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నేదురుపల్లిలో వందల బస్తాల యూరియాను అక్రమంగా స్టాక్ చేసిన విషయాన్ని బయటపెట్టామని అప్పట్లో మాపై కక్షకట్టి అక్రమ కేసులతో వేధించాడని పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు మాజీమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిపై విరుచుకుపడ్డారు. తన ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రైతులకు యూరియా అందించాల్సిన ధర్మాన్ని కూడా పాటించలేదన్నారు. ఈ రోజు నీతులు చెబుతున్న కాకాణి అప్పట్లో ప్రభగిరిపట్నం ఆర్బీకే నుంచి నేదురుపల్లి టీడీపీ నేత రవీంద్ర నాయుడికి యూరియా ఇచ్చారని అధికారులపై కక్షకట్టాడన్నారు. ఏఓతో పాటు ఇద్దరు అధికారులను అల్లూరు, ఉదయగిరి, సీతారామపురానికి బదిలీ చేశారన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేయాలని తమ నాయకుడు సోమిరెడ్డి సూచిస్తున్నారన్నారు. సోమిరెడ్డి మనస్థత్వానికి, కాకాణి మనస్థత్వానికి చాలా తేడా ఈ విషయం టీడీపీ శ్రేణులకే కాదు వైసీపీలోని నాయకులకు కూడా తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన పొదలకూరు మండలానికి కాకాణి చేసింది శూన్యమన్నారు. సోమశిల దక్షిణ కాలువను గాలికి వదిలేస్తే 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక సోమిరెడ్డి సైఫన్ నిర్మించి ఆ కలను సాకారం చేశారన్నారు. తమ గ్రామాలకు సోమశిల జలాలు వస్తున్నాయంటే సోమిరెడ్డి పుణ్యమేనన్నారు.




# పుంగనూరులో ఘనంగా స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ

## పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా రామచంద్రారెడ్డి



పుంగనూరు, (చైతన్యరథం): నియోజకవర్గం చౌడేపల్లి మండలం బోయకొండలో బుధవారం స్త్రీ శక్తి విజయోత్సవ సభ, భారీ ర్యాలీ ఘనంగా జరిగింది. బోయకొండలోని కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ సభాప్రాంగణం వరకు ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి వేలాదిగా మహిళలు తరలివచ్చి బోయకొండను జనసంద్రంగా మార్చేశారు. ఎమ్మెల్యే చల్లా రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు అవుతోందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. "టిడిపి కార్యకర్తలే నా కుటుంబం. ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నాను" అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళకు తాను తోడుగా ఉంటానన్నారు. స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ, సభలో పాల్గొన్న మహిళలు పాటలు పాడుతూ, డాన్సులు చేస్తూ ఉత్సాహభరితంగా ముందుకు సాగారు. ర్యాలీలో చల్లా రామచంద్రా రెడ్డి పాదయాత్ర చేస్తూ ప్రజలను పలకరిస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, మరో పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుతూ సభకు విచ్చేసిన మహిళలతో కలిసి శక్తి స్వరూపిణి శ్రీ బోయకొండ గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం మహిళలు అందరికి బోయకొండ గంగమ్మవారి తీర్ధ ప్రసాదాలు, పసుపు కుంకుమ అందించారు.

# కావలిలో అట్టహాసంగా స్త్రీ శక్తి విజయోత్సవం

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం పాల్గొన్న కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణంలో బుధవారం నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతమైంది. వేలాదిగా మహిళలు పాల్గొని ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొదటగా, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి సెల్ఫీ పాయింట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుండి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ స్త్రీలు సృష్టికి మూలమన్నారు. ఇంటి ఇల్లాలు ఆనందంగా ఉంటే ఆ ఇంటి వాతావరణం సుఖశాంతులతో నిండి ఉంటుందని, అందుకే తల్లిని శాస్త్రం ఆరు చేతులు కలిగిన శక్తిగా వర్ణించిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారకరామారావు నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. 1988లో మహిళలకు ఆస్తులపై హక్కులు కల్పించడంలో ఎన్టీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, అనంతరం చంద్రబాబు నాయుడు హెూదాలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. గ్యాస్ సిలిండర్లు, స్టౌలు అందజేసిన తొలి ప్రభుత్వం టిడిపీ అని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు, భూమి హక్కులు మహిళల పేరుమీదే ఇచ్చే విధానాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. డాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలకు పొదుపు అలవాటు, రుణాల సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. భవిష్యత్తులో వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షల వరకు అందించే పథకం అమలులోకి వస్తుందని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల సబ్సిడీని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసే ఆలోచనలో ఉన్నారని వెల్లడించారు. అదేవిధంగా, విద్యార్థుల చదువుల కోసం ప్రతి పిల్లవాడికి రూ.13,000 రూపాయల ఆర్థిక సాయం, యూనిఫాంలు, షూ, పుస్తకాల పంపిణీ జరుగుతోందని తెలిపారు. మహిళలు ఓటు శక్తితో సమాజంలో మార్పు తేవగలరని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చెప్పారు. నాకు మీరు ఇచ్చిన మద్దతు, ప్రేమ, ఆశీస్సులతో కావలి అభివృద్ధికి నేను మీ ఇంటి బిడ్డగా ఎల్లప్పుడూ కాపాడుతానని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మాట్లాడుతూ కావలిని కాపు కాసే నాయకుడు మనకు దొరకటం అదృష్టమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గురించి గొప్పగా వివరించింది. ఇలాంటి ఎమ్మెల్యేలు కావలికి పరిచయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపింది. చంద్రబాబు గారు మహిళలకు అందిస్తున్న పథకాలను సందర్భంగా వివరించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కడపలో ఘనంగా స్త్రీశక్తి విజయోత్సవ సభ

### పాల్గొన్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి

కడప, (చైతన్యరథం): కడప నగరంలోని అక్కాయపల్లి వద్ద జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో "సూపర్ సిక్స్..సూపర్ హిట్"లో భాగంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, సాధికారత కోసం ప్రారంభించిన స్త్రీశక్తి పథకం కడపలో విజయవంతంగా అమలవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం వల్ల కుటుంబ ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఇది నిజమైన స్త్రీ సాధికారతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



# అప్పటికప్పుడు ముంపు నివారణకు చర్యలు

### తురుకులాపట్నం రోడ్డుపై అధికారులకు మంత్రి సవిత ఆదేశం

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో మండలం తురుకులాపట్నం గ్రామం వద్ద ప్రధాన రహదారిలో వర్షం వచ్చినప్పుడు నీరు నిలుస్తున్నాయని, దీనివల్ల ప్రయాణికులు అసౌకర్యంగా ఉందని అటువైపుగా వెళుతున్న మంత్రి సవిత కారుదిగి అధికారులని పిలిపించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ పరిష్కారానికి గల ప్రతిపాదనలను వెంటనే పంపాలని పంచాయతీరాజ్ ఆర్అండ్‌బీ , ఎంపీడీఓ ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి సవితను కలిసిన పర్వీన్, సోమశేఖర్

పెనుకొండ, (చైతన్యరథం): రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత క్యాంప్ కార్యాలయం స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పర్వీన్ భాను, రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డైరెక్టర్ గోరంట్ల మండల సోమశేఖర్ కలిసి అవకాశం కల్పించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.





# హిందూపురంలో సిమ్మెంట్ రోడ్డు ప్రారంభం

### ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు కార్యక్రమ నిర్వహణ

హిందూపురం, (చైతన్యరథం): పట్టణంలో స్థానిక పరిగి బస్టాండ్ వద్ద క్రొత్తగా వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి బస్టాండ్ కి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉండడం వలన మునిసిపల్ జనరల్ నిధుల నుండి రూ. 26.50 లక్షలు వెచ్చించి క్రొత్తగా సిమెంట్



రోడ్డును నిర్మించడం జరిగింది. ఈ క్రొత్త రోడ్డు నిర్మించడం వలన చుట్టుప్రక్కల ఉన్న బెంగళూరు రోడ్డు, అంబేద్కర్ నగర్, పరిగి నుండి రాకపోకలకు చాలా అనుకూలంగా ఉందని తెలియజేశారు. శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సహకారం చొరువు తో త్వరలోనే మరిన్ని నిధులు నుండి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, కౌనిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహమ్మద్, హజ్ కమిటీ మెంబర్ డైమండ్ బాబా, టీడీపీ నాయకులు సుమో సీనా, అమర్ నాథ్, చంద్ర మోహన్ యాదవ్, హిదయతుల్లా, వెంకటేష్ రెడ్డి, ప్రవీణ్, రామాంజినేయులు, ఇందాద్, బుల్లెట్ జియాఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు పంపిణీ

### ఎంపీ బీకే పుట్టిన రోజున అభిమానులు, టీడీపీ శ్రేణుల సందడి

పెనుగొండ, (చైతన్యరథం): పట్టణంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి జన్మదిన సందర్భంగా పెనుగొండ పట్టణ మాజీ అధ్యక్షుడు రవిశంకర్ గోనిపేట వెంకటేష్ ఆధ్వర్యంలో పెనుగొండ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్ పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీకే అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు మద్దతుగా నిలబడదాం

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి పిలుపు

కొత్తచెరువు, (చైతన్యరథం): నరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సమష్టి నాయకత్వంతోనే ఆంధ్ర ప్రదేశ్ లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కూల్చివేతలు తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగుతోందని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే 3000 ఉన్న పెన్షన్ను ఒకేసారి 4వేలకు పెంచారని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఏటా 13 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ 8700 కోట్ల రూపాయలు ఆయా విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. కూటమి పార్టీల ఐక్యతా, సమన్వయంతో అందరం సమష్టిగా ముందుకు వెళ్తూ పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కేశపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులను ఫోన్ ద్వారా వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కూటమి పార్టీల సమష్టి నాయకత్వంతో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో బిజెపి జనసేనకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో టిడిపి జనసేన, బిజెపి పార్టీలుగా కాకుండా ఒకే కుటుంబ సభ్యులుగా ఒక అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి ఎంతో సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడదామని పిలుపునిచ్చారు. అనంతరం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తి బాబయ్య ను మరియు పాలక వర్గ సభ్యులు కేశప్ప , రామకృష్ణ చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన సత్యనారాయణకు కేశపురం సహకార సొసైటీ బ్యాంకు ద్వారా మృతుడు సతీమణి ప్రతిభకు రూ. 2 లక్షల ఆర్థిక ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బ్యాంకు సీఈవో ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్, రాష్ట్ర సాగునీటి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, కొత్తచెరువు టీడీపీ మండల కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్యక్షులు హరిప్రసాద్, చెన్న కృష్ణ, గోపాల్ రెడ్డి, శంకరప్ప, ముమ్మినేని వెంకటరాముడు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ, సాగునీటి సంఘం అధ్యక్షులు సంజీవ రాయుడు, అశ్వర్థప్ప, నవీన్ కుమార్,బీజేపీ నాయకులు ధర్మతేజ జనసేన మండల కన్వీనర్ జయరాం ,శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతా దామోదర్, పూల గోవర్ధన్ తలారి పెద్దన్న, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జవాన్ల సాహసాలను సువర్ణాక్షరాలతో లిఖించాలి

న్యూఢిల్లీ: ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో భద్రతా బలగాల సాహసాలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో భద్రతా బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని ప్రశంసించారు. హోంమంత్రి బుధవారం నాడు తన నివాసంలో సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా బెటా లియన్లను, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం అమిత్‌షా ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా జవాన్లను వారి కుటుంబ సభ్యులతో సహా కలుసుకుని సన్మానించినట్టు ఆ పోస్ట్‌లో అమిత్‌షా తెలిపారు. యాంటి-నక్సల్ ఆపరేష న్లలో అతిపెద్దదైన





కర్రెగుట్ట ఆపరేషన్ 19 రోజుల పాటు ఆగకుండా సాగిందని, సాహస జవాన్లు ఒక్కరు కూడా గాయకుండా 30 మందికి పైగా నక్సల్స్‌ను మట్టుబెట్టారని, నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు. నక్సలైట్లు లొంగిపోవడం కానీ, పట్టుబడటం కానీ, తుద ముట్టించేంత వరకూ కానీ మోదీ ప్రభుత్వం విశ్రాంతి తీసుకోరని, మోదీ నాయకత్వంలో నక్సల్స్ నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని చెప్పారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కారణంగా పశుపతినాథ్ నుంచి తిరుపతి ప్రాంతం వరకూ 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ ఆపరేషన్లలో గాయపడిన భద్రతా బలగాల జీవితాలు సాఫీగా సాగేందుకు మోదీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 2026 మార్చి 31 నాటికి దేశానికి నక్సలిజం నుంచి విముక్తి కల్గిస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ కూడా హాజరయ్యారు.

## అమిత్‌షా కీలక సమావేశం

న్యూఢిల్లీ: త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆ రాష్ట్ర బీజేపీ నేతలతో కేంద్రం హోం మంత్రి అమిత్‌షా బుధవారం నాడు కీలక సమావేశం జరిపారు. ఈ సమవేశంలో బిహార్ ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఎన్నికల్లో సీట్ల పంపకాల ఫార్ములాను ఎన్డీయే ఇంకా ఖరారు చేయక పోవడంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. బీహార్‌లో ఎన్డీయే భాగస్వాములుగా బీజేపీ, నితీష్ కుమార్ సారథ్యంలోని జనతాదళ్ యునైటెడ్, చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్), జితిన్ రామ్ మాంఝీ హిందుస్తాని అవామీ మోర్చా (సెక్యులర్), ఉపేంద్ర కుష్వాహకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్‌డీ) ఉన్నాయి.

## ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ 'లక్కీ భాస్కర్' అరెస్ట్

ప్రభుత్వ రంగ సంస్థ నిధులను తారుమారు చేసిన కేసులో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్‌ను అరెస్ట్ చేసినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. రూ.232 కోట్లకు పైగా ప్రభుత్వ రంగ సంస్థ నిధులను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించారనే ఆరోపణలపై కేసులునమోదు చేసినట్లు చెప్పారు. డెహ్రాడూన్ విమానాశ్రయంలో తన పోస్టింగ్ సమయంలో మూడు సంవత్సరాలలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేసే రాహుల్ విజయ్ ఈ అక్రమాలకు పాల్పడ్డారు. బూటకపు అకౌంటింగ్ ఎంట్రీల ద్వారా సంస్థ సొమ్ములు తన వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేశారని అధికారులు తెలిపారు. అధికారిక, ఎలక్ట్రానిక్ రికార్డులను తారుమారు చేయడం ద్వారా విజయ్ ఈ మోసానికి పాల్పడ్డారు. ఒక క్రమపద్ధతిలో ప్లాన్ ప్రకారం ఏఏఐ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. దర్యాప్తు సమయంలో 2019-20 నుంచి 2022-23 మధ్య కాలంలో, నిందితుడు డెహ్రాడూన్ విమానాశ్రయంలో విధులు నిర్వర్తిస్తుండగా ఈ మోసాలకు పాల్పడినట్టు తేల్చారు. నకిలీ, కల్పిత ఆస్తులను సృష్టించడంతో పాటూ ఎంట్రీలకు సున్నాల ను జోడించడం ద్వారా ఎలక్ట్రానిక్ రికార్డులను తారుమారు చేసినట్లు తేలింది' అని ఆమె చెప్పారు. బ్యాంకు లావాదేవీల ప్రాథమిక విశ్లేషణలో తేలిన విషయం ఏంటంటే.. విజయ్ అలా జమ చేసిన నిధులను 'ట్రేడింగ్ ఖాతాలకు' బదిలీ చేశారని, తద్వారా ప్రజాధనాన్ని స్వాహా చేశారని ఏజెన్సీ కనుగొంది. సంస్థ నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో అవకతవకలు బయట పడ్డ తర్వాత ఏఏఐ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కల్పిత అకౌంటింగ్ ఎంట్రీల ద్వారా అధికారిక ఖాతాల నుంచి విజయ్ వ్యక్తిగత ఖాతాలకు అనధికార నిధుల బదిలీల విషయాన్ని కమిటీ బయటపెట్టింది. దీంతో ఏఏఐ సీనియర్ మేనేజర్ (ఫైనాన్స్) చంద్రకాంత్ ఆగస్టు 18న సీబీఐకి అధికారిక ఫిర్యాదు చేశారు. దీంతో సీబీఐ రంగంలోకి దిగి ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టింది.

## పాముకు పాలు పోసి పూజలు

రాయచూరు(బెంగళూరు): నాగుల చవితికి పుట్టల వద్ద పాలు పోసి పూజించడం ఆనవాయితీ. ఎక్కడైనా నిజమైన పాము కనిపిస్తే వెంటనే కొట్టి చంపే ప్రయత్నం చేయడం సహజం. ఏకంగా బతికున్న పాముకు పూజలు చేసి అందరినీ అశ్చర్యంలో ముంచారు. ఈ సంఘటన మంగళవారం జిల్లాలోని లింగసుగూరు తాలూకా జంగిరాంపూర్ తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన సునీల్ పవార్ తన ఇంటి వద్ద కనిపించిన నాగు పాముకు ప్రత్యేక్షంగా పూజలు నిర్వహించి కొబ్బరి కాయకొట్టి దండాలు పెట్టడం ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం ఆయనే స్వయంగా పాములు పట్టే వారిని పిలిపించి పామును అడవికి తరలించారు.

# జీవిత బీమా ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ తొలగింపు

◆ **జీఎస్టీ కౌన్సిల్‌లో కీలక నిర్ణయాలు**

న్యూఢిల్లీ: జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను అమలు చేయాలని నిర్ణయించారు. ఇకపై జీఎస్టీలో రెండు స్లాట్లు (5, 18 శాతం) మాత్రమే కొనసాగించనున్నారు. జీఎస్టీలో ప్రస్తుతం కొనసాగుతోన్న 12, 28 శాతం స్లాబ్లు తొలగించాలని నిర్ణయించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడారు. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని తెలిపారు. జీఎస్టీలో రెండు స్లాబ్లు మాత్రమే కొనసాగించాలని నిర్ణయించామన్నారు. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా



సరళతరం చేస్తు న్నామన్నారు. చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుంది.. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5 శాతం జీఎస్టీ ఉం టుందన్నారు. అన్ని టీవీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు.

- అన్ని రకాల వ్యక్తిగత, జీవిత బీమా ఇన్సూరెన్స్‌లకు జీఎస్టీ నుంచి మినహాయింపు.
- వ్యక్తిగత లైఫ్, హెల్త్, టర్మ్ బీమా పాలసీలపై జీఎస్టీ తొలగింపు
- వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గింపు
- చేనేత, మార్బుల్, గ్రానైట్స్‌పై శాతం 5 శాతం
- సిమెంట్‌పై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు
- 33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 0 తగ్గింపు.
- 350 సీసీ కంటే తక్కువ వాహనాలపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు
- త్రీ వీలర్లపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు
- 1200సీసీ దాటిన పెట్రోల్‌కార్లపై 40శాతం పన్ను
- 1500 సీసీ దాటిన డీజిల్ కార్లపై 40 శాతం
- ఫెర్టిలైజర్స్, ఎరువులపై జీఎస్టీ 18శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు
- పాన్ మసాలా, సిగరెట్, గుట్కా, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ
- ఫ్రూట్ జ్యూస్ కాకుండా నాన్ అల్కాహాలిక్ బేవరేజెస్‌పై 40 శాతం పన్ను

# పాక్ ఉగ్ర శిబిరాలపై ఆపరేషన్ సిందూర్..

◆ **ఇండియన్ ఆర్మీ కొత్త వీడియో**


న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో దాయాది దేశానికి భారత్ తిరుగులేని గుణపాఠం చెప్పింది. పాక్‌లోపలకు చొచ్చుకెళ్లి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను సైన్యం నేలమట్టం చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఉగ్రవాదానికి ఎంతమాత్రం సహించేది లేదని పాక్‌కు బలమైన సందేశం ఇచ్చింది. ఆ తర్వాత రెండు రోజులు భారత సరిహద్దుల్లోని జనావాసాలపై పాక్ డ్రోన్లు, క్షిపణలతో దొంగదెబ్బ తీసే ప్రయత్నం చేయగా భారత సైన్యం వాటిని పేకమేడల్లా కుప్పకూల్చింది. దీంతో చేతులెత్తిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడంతో ఆపరేషన్ సింధూర్ లక్ష్యం నెరవేరిన కారణంగా భారత్ అందుకు సమ్మతించింది. పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ హైలైట్స్, కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించాల్సిందనే అంశా లను హైలైట్ చేస్తూ ఇండియన్ ఆర్మీ నార్తరన్ కమాండ్ తాజాగా సామాజిక మాధ్య మం 'ఎక్స్'లో ఒక కొత్త వీడియోను విడుదల చేసింది. 'సంయ మనం, నిర్మయాత్మక స్పందనకు ప్రతీక.. మేలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్' అని ఇండియన్ ఆర్మీ ఆ వీడియాలో



పేర్కొంది. ఉగ్రస్థావరాలపై కచ్చిత త్వంతో దాడులు జరిపి పహల్గాం ఊచకోతకు పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టిందని, తద్వారా ఈ ప్రాంతంలో శాంతి స్థాపనే తమ లక్ష్యమని భారత్ చెక్కుచెదరని సంకల్పాన్ని చాటుకుందని తెలిపింది. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానం టూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకోవడం, దాన్ని భారత్ తిప్పికొట్టిన క్రమంలో దీనిపై అంతర్జాతీయ సమాజంలో తలెత్తిన ప్రశ్నలకు కూడా ఈ వీడియో సమాధానం ఇచ్చింది. భారత్ మూడో పార్టీ మధ్యవర్తిత్వాన్ని అనుమతించదని ఈ వీడియోలో స్పష్టమైన సందేశాన్ని కూడా ఇచ్చింది. ఉగ్రవాదాన్ని తుదముట్టించేంత వరకూ భారత్ పోరు ఆగదనే సందేశంతో ఈ వీడియో ముగిసింది.

# ఉగ్రదాడికి నిధులు ఇచ్చింది వీరే

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసిన లష్కరే ముసుగు సంస్థ 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'కు ఏయేదేశాల నుంచి నిధులు అందుతున్నాయనే కీలక వివరాలను ఎన్ఐఏ తాజాగా వెలికితీసింది. పాకిస్థాన్, గల్ఫ్, మలేసియా నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు ఎన్ఐఏ గుర్తించింది. లష్కరే తోయిబా ముసుగు సంస్థగా టీఆర్ఎఫ్ ఉగ్ర సంస్థను పాకిస్థాన్ ఏర్పాటుచేసింది. దీనిని జమ్మూ కశ్మీర్‌లో వేళ్లూనుకునేలా చేసి స్థానిక సంస్థగా ప్రాజెక్ట్‌చేసింది. తద్వారా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు కొనసాగించడం, ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) స్క్రూటినీలోకి రాకుండా చూసు కోవడం పాక్‌వ్యూహంగా ఉన్నట్టు ఎన్ఐఏ



పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం టీఆర్ఎఫ్ ఆపరేషన్‌పై ఎన్ఐ ఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో ముఖ్యంగా మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు గుర్తించింది. ఇందుకోసం 463 ఫోన్ కాల్స్‌ను విశ్లేషించింది. మలేసియాకుచెందిన యాసిర్ హయత్ అనే వ్యక్తి టీఆర్ఎఫ్‌కు రూ.9లక్షలు ఇచ్చినట్టు గుర్తించింది. ఇతనికి లష్కరే మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది సాజిద్ మిర్ నెట్‌వర్క్‌కు చెందిన సంస్థలతో సంబంధం ఉందని వెలికి తీసింది. ఫండ్స్ ఎరేంజ్ చేసేందుకు హయత్ పలుమార్లు మలేసియా వెళ్లినట్టు గుర్తించింది. ఇటీవల శ్రీనగర్, హంద్వార్‌లో జరిగిన దాడుల్లో టీఆర్ఎఫ్ విదేశీ నిధులకు సంబంధించిన కీలక పత్రాలు బయటకు రావడంతో టీఆర్ఎఫ్‌కు అందు తున్న టెర్రర్ ఫండింగ్‌పై మరింత లోతుగా విశ్లేషి స్తోంది. ఎన్ఐఏ వెలికితీసిన తాజా సమాచారంతో పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రేలిస్ట్‌లో పెట్టాలనిభారత్ బలంగా వాదించే అవకాశాలున్నాయి. 2018లో పాకిస్థాన్‌ను ఎఫ్ఏటీ ఎఫ్ గ్రేలిస్ట్‌లో చేర్చగా.. 2022లో ఎఫ్ఏటీఎఫ్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడం ద్వారా గ్రే లిస్ట్ నుంచి పాక్ బయట పడింది. దీనిపై భారత్ గట్టి అభ్యంతరం తెలియజేసింది.

### భారత్‌తో కలిసే ఉన్నాంగానీ..

# భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత్‌తో సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో కలిసి ఉన్నామంటూనే.. తమపై భారీగా సుంకాలు విధిస్తుందంటూ ఆరోపణలు గుప్పించారు. ఓవెల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము భారత్‌తో కలిసే ఉన్నామన్నారు. ఇరుదేశాల మధ్య దీర్ఘకాలంగా ఉన్న ఆర్థిక సంబంధాలు ఏకపక్షంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. తాను అధికారం చేపట్టిన తర్వాత అందులో మార్పు వచ్చిందన్నారు. ఈసందర్భంగా యూఎస్ దిగుమతులపై భారత్ పెద్దఎత్తున సుంకాలు వసూలు చేస్తోందని ఆరోపించారు. అవి ప్రపంచంలోనే అత్యధికమన్నారు. తాము భారత్‌లో పెద్దగా వ్యాపారం చేయడం లేదు కానీ, వారు మాతో చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్‌పై విధించిన సుంకాలను ఆయన సమర్థించుకున్నారు. భారత్ వాణిజ్య విధానాల కారణంగా అమెరికా తయారీదారులకు భారీగా నష్టం జరుగుతుందని ట్రంప్ కొత్తవాదన లేపారు. భారత్ ఉత్పత్తులు యూఎస్‌లో భారీగా దిగుమతి అవుతున్నాయన్నారు. కానీ, మన వస్తువులపై 100 శాతం సుంకాలు వసూలు చేస్తుండటంతో యూఎస్ ఉత్పత్తులు తక్కువగా ఎగుమతి చేస్తున్నామన్నారు. భారత్ సుంకాల విధానం కారణంగా అమెరికా కంపెనీలు బయటకు వెళ్లి నిర్మాణాలు చేపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా హార్లీ డేవిడ్సన్ మోటార్ సైకిళ్లను ప్రస్తావించారు. అధిక సుంకాల కారణంగా ఆ సంస్థ.. భారత్‌లో ప్లాంట్‌ను నిర్మించి విక్రయాలు జరపాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.. ఈక్రమంలోనే తన విధానాల వల్ల వేలాది కంపెనీలు యూఎస్‌లోకి వస్తున్నాయన్నారు. చైనా, మెక్సికో, కెనడా దేశాలకు చెందిన పలు కార్ల కంపెనీలు తమ దేశంలోకి వస్తున్నాయన్నారు.

**అనారోగ్య వదంతులపై క్లారిటీ..**

ఇటీవల ట్రంప్ బహిరంగ కార్యక్రమాల్లో హాజరుకాకపోవడంతో.. ఆయన చనిపోయారంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ.. అవన్నీ ఫేక్ న్యూస్‌లని కొట్టిపడేశారు. తన ఆరోగ్యంపై వచ్చిన వదంతుల గురించి విన్నానని, అయితే.. అవన్నీ ఫేక్ న్యూస్‌లని ట్రంప్ స్పష్టం చేశారు.

# అమెరికాపై కుట్ర చేస్తున్నారు!

### *ఆ ముగ్గురిపై విరుచుకుపడిన ట్రంప్*



చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్‌పై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ ముగ్గురు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్ ఆయుధ ప్రదర్శనను నిర్వహిస్తుంది. ఓవైపు ఈ కార్యక్రమం జరుగుతుండగా.. ట్రంప్ విమర్శలు చేయడం గమనార్హం. బుధవారం ట్రూత్ సోషల్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు పెద్దఎత్తున మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు. నాడు విజయం కోసం చైనా చేసిన పోరాటంలో చాలామంది యూఎస్ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. వారి ధైర్యం, త్యాగాలను జిన్‌పింగ్ గుర్తించి, గౌరవిస్తారని తాను ఆశిస్తున్నానన్నారు. చైనా అధ్యక్షుడికి, ఆ దేశ ప్రజలకు ట్రంప్ శుభాకాంక్షలు. తెలిపారు. ఈసందర్భంగా కిమ్, పుతిన్‌లకు అభినందనలు చెబుతూనే.. వారు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తియానన్మేన్ స్క్వేర్ వద్ద చైనా ఆయుధ ప్రదర్శన జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పుతిన్, కిమ్‌తో సహా దాదాపు 20 దేశాల అగ్రనేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో బీజింగ్ తొలిసారిగా తన హైప్రొఫైల్ ఆయుధాలను ప్రదర్శించింది.

# శాంతికావాలా? యుద్ధమా!?

### *చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు*



అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయన్నారు. శాంతా-యుద్ధమా? చర్చలా-ఘర్షణా? ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా తన ఆయుధ ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్టాత్మక తియానన్మేన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. జిన్‌పింగ్, పుతిన్, కిమ్ జోంగ్ ఉన్ ముగ్గురూ యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారంటూ ట్రంప్ ఆరోపించిన నేపథ్యంలో.. జిన్‌పింగ్ పరోక్షంగా స్పందించారు. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమానికి రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉ.కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్, చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.

# పరువు తీసుకుంటున్న పాక్ షరీఫ్

### *తన చర్యలతో 'మీమ్ మేకర్' అవుతోన్న వైనం*

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎదుట ఇయర్‌ఫోన్ పెట్టుకోవడానికి ఇబ్బందిపడి మరోసారి నవ్వులపాలయ్యారు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. చైనాలోని తియాన్జిన్‌లో షాంఘై సహకార సదస్సుకు హాజరైన ఆయన 'మీమ్ మేకర్'గా మారిపోయారు. ఇదొక్కటే కాదు, పలు సందర్భాల్లో తన చర్యల కారణంగా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవడం పాక్ ప్రధానికి రివాజుగా మారింది. ఎస్సీఓ సదస్సులో ఫొటో సెషన్ తర్వాత పుతిన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు షరీఫ్ ఆరాటపడినట్టుగా ఉన్న వీడియో వైరలవుతోంది. ఆ వైఖరిని నెటిజన్లు తప్పుబడుతున్నారు. పాక్‌లో ఫిబ్రవరి 2024 నుంచి ఎక్స్ మాధ్యమంపై నిషేధం ఉంది. కానీ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన సమయంలో ఎక్స్ వేదికగా షరీఫ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిని సామాజిక మాధ్యమ సంస్థ ఫ్లాగ్ చేసింది. వీపీఎన్ ద్వారా చట్టవిరుద్ధంగా దానిని ఉపయోగించారంటూ కమ్యూనిటీ నోట్‌ను పంపింది. ప్రజలపై పాక్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ప్రధానే విస్మరించాంటూ విమర్శలు వ్యక్తమయ్యాయి. "అభివృద్ధిలో భారత్‌ను అధిగమించకపోతే నా పేరు షరీఫే కాదు" అంటూ కొన్ని నెలల క్రితం పాక్ ప్రధాని బహిరంగ సభలో మాట్లాడారు. వెంటనే ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. భారత్ అభివృద్ధిలో దూసుకెళ్తుందని, పాక్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని స్వయంగా అంగీకరించారంటూ కామెంట్లు వచ్చాయి. మరోసారి ప్రధాని మోదీని కాపీ కొట్టి దొరికిపోయారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మోదీ పంజాబ్‌లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లి సైనికులతో మాట్లాడారు. ఆ వెంటనే షరీఫ్ తన దేశ ఆర్మీ చీఫ్ మునీర్‌తో కలిసి పస్రూర్, సియాల్ కోట్ ఎయిర్ బేస్‌లను సందర్శించారు. తాము ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశామంటూ పాక్ ప్రధాని వ్యాఖ్యలు చేయగా.. అసలు అలాంటిదేమీ లేదని మోదీ పర్యటనతో తేలిపోయింది. ఈ విషయాన్ని నెటిజన్లు ఎత్తిచూపారు. మోదీని కాపీ కొట్టినందుకు, తప్పుడు ఆరోపణలు చేసినందుకు నెటిజన్లు విపరీతంగా ట్రోల్ చేశారు. తనను తాను అవమానించుకోవడంలో షరీఫ్ మాస్టర్ క్లాస్ అని కామెంట్లు పెట్టారు.



# థాంక్యూ కిమ్

### *యుద్ధంలో సాయంపై పుతిన్ ధన్యవాదాలు*



ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తర కొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేసింది. దీనికి పుతిన్, కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# అట్టుంటది.. కిమ్‌తోని..!!



చైనా ఆయుధ ప్రదర్శనలో భాగంగా షీ జిన్‌పింగ్‌తోపాటు పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. కార్యక్రమం తర్వాత పుతిన్-కిమ్ భేటీ అయ్యారు. అనంతరం చోటుచేసుకున్న నాటకీయ పరిణామాలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి.

భేటీ అనంతరం పుతిన్- కిమ్ వెళ్లిపోగానే.. వారు కూర్చున్న ప్రదేశం వద్దకు వేగంగా ఇద్దరు వ్యక్తులు దూసుకొచ్చారు. ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని శుభ్రంగా తుడిచేశారు. ఉ.కొరియా అధ్యక్షుడికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లేకుండా శుభ్రం చేశారు. ఆయన తాకిన ఫర్నీచర్ను క్లీన్ చేశారు. ఇంకొకరు ఆయన వాడిన గ్లాస్ అతి జాగ్రత్తగా ట్రేలో పెట్టుకొని తీసుకెళ్లిపోయారు. ఆయనకు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లేకుండా, ఆయన డీఎన్‌ఏ ఎవరికీ చిక్కకుండా ఉండేందుకు ఇలా వ్యవహరించారని రష్యా జర్నలిస్ట్ ఒకరు వెల్లడించారు. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటకు చిక్కకుండా ప్రపంచ నేతలు జాగ్రత్తలు పాటిస్తుంటారు.

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై చర్చించేందుకు ఇటీవల అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇలాంటి జాగ్రత్తే తీసుకున్నారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పుతిన్ మల వ్యర్థాలను తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఓ సూట్ కేసును ఆయన బాడీగార్డులు మోసుకెళ్లారట.

# టీమిండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు లేనట్లే!

◆ బీసీసీఐ వెనకడుగు

భారత క్రికెటర్లకు అద్భుతమైన న్యూస్. అయితే ఇది అధికా రికంగా కాదు కానీ.. పలు నివేదికల ప్రకారం టీమ్ండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు నుంచి ఉపశమనం లభించినట్లు వార్తలు వస్తున్నాయి. మొన్నటివరకు యోయో టెస్టుతో పాటు బ్రాంకో టెస్టులోనూ పాస్ కావాల్సిందేనని పట్టుబట్టిన బీసీసీఐ ఇప్పుడు కాస్త వెనకడుగు వేసింది. రగ్బీ ఆటగాళ్ల కోసం అమల్లో ఉన్న ఇలాంటి విధానాన్ని మన క్రికెటర్లకు ఆపాదించడం సరైంది కాదనే విమర్శలూ వచ్చాయి. సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మను బయటకు పంపేందుకే ఇలాంటి టెస్టును తీసుకొచ్చారంటూ కామెంట్లూ వినిపించాయి. దీంతో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుందని సమాచారం. ఎప్పట్లాగే ఫిటెనెస్ టెస్టులను నిర్వహించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ కోసం భారత జట్టు నాలుగో తేదీ ఉదయం దుబాయ్‌కు బయలుదేర నుంది. ప్లేయర్లు అందరూ అక్కడే కలుసుకుంటారు. ఐసీసీ అకాడమీలో 5వ తేదీన తొలి ప్రాక్టీస్ సెషన్ జరగనుంది. ఒకవేళ అప్పటికీ మేనేజ్ మెంట్, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ బ్రాంకో టెస్టుతోనే ఫిట్నెస్ అంచనా వేయాలని భావిస్తే దుబాయ్‌లోనే నిర్వహించే అవకాశం లేకపోలేదు. అయితే, బ్రాంకో టెస్టుపై ఇప్పటికే వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో దాన్ని అమలు చేయకపోవచ్చు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.




**మారిపోతూనే ఉంటాయి: సోహమ్ దేశాయ్**

ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు సంబంధించి అంచనా వేయడానికి కాలంతో పాటు విధానాలూ మారుతుంటాయని స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ మాజీ కోచ్ సోహమ్ దేశాయ్ వెల్లడించారు. ఈ టెస్టులేవీ జట్టు ఎంపికకు ప్రమాణం కాదని స్పష్టంచేశారు. "విరాట్ కోహ్లి రవిశాస్త్రి సమయంలో శంకర్ బసు మార్గదర్శకంలో 2019 వరల్డ్ కప్ కోసం ఫిట్నెస్ లెవల్ను తీసుకొచ్చారు. అందరి ఆమోదంతోనే ఆమలు చేశారు. ప్రతిఒక్క క్రికెటర్ ఇదే విధానంలో ఫిట్నెస్ నిరూపించుకొని వరల్డ్ కప్లో ఆడించారు. ఆ తర్వాత యోయో టెస్టు ఫిట్‌నెస్‌ను అంచనా వేయడానికి విరివిగా వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం మూడుసార్లు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఇది జట్టు సెలక్షన్‌కు ప్రామాణికం కాదు. ఇదంతా ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికే మాత్రమే" అని సోహమ్ తెలిపారు.






## రోహిత్ వెయిట్‌లాస్

◆ **95 నుంచి 75 కిలోలకు..ఫాలో అయిన డైట్ ఇదే**

టెస్ట్ ఫార్మాట్, టీ-20 క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రస్తుతం టీమిండియా తరఫున వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఈ ఏడాది జూన్‌లో ఐపీఎల్ ఆడిన రోహిత్ అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉన్నాడు. ఇటీవల బ్రాంక్ టెస్ట్ పాసై తాను సూపర్ ఫిట్‌గా ఉన్నానని నిరూపించుకున్నాడు. అయితే గత మూడు నెలల కాలంలో రోహిత్ ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడట. కొంతకాలంగా తన ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న విమర్శలకు రోహిత్ తన వెయిట్‌లాస్ జర్నీతో చెక్ పెట్టాడట. రోహిత్ బరువు 95 కిలోలు. అయితే మూడు నెలలు కఠినమైన డైట్ చేసి ఏకంగా 20 కిలోల వరకు రోహిత్ తగ్గాడ ట. తాజాగా రోహిత్ శర్మకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల్లో రోహిత్ సన్నగా కనబడడం చాలా మందిని ఆశ్చర్యపరుస్తోంది. రోహిత్ మంచి భోజన ప్రియుడు. దాల్ చావల్, బటర్ చికెన్, వడా పావ్, బిర్యానీలను ఇష్టంగా తింటాడు. అయితే ఫిట్‌నెస్ సాధిం చే క్రమంలో రోహిత్ వీటన్నింటినీ దూరం పెట్టాడట. రోహిత్ మూడు నెలల పాటు ఫాలో అయిన డైట్ ఇదేనంటూ ఒక డైట్ ప్లాన్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే అది అధికారికంగా కన్ఫామ్ కాదు.

## ఆఫ్ఘన్‌పై పాక్ ఘోర ఓటమి

◆ **నెటిజన్ల ట్రోలింగ్స్**

షార్జా మైదానంలో జరిగిన ఆఫ్ఘన్, పాక్ టీ20 మ్యాచ్‌లో ఆశ్చర్యకరంగా ఆఫ్ఘనిస్తాన్ 18 పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఇది సాధారణ గెలుపు కాదు. ఆఫ్ఘాన్ దేశంలో భూకంపం వల్ల 1400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన బాధాకర పరిస్థితుల్లో ఆ దేశానికి ఇది ఊపిరి పీల్చుకునే విషయమని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఆఫ్ఘనిస్తాన్ ఆరంభంలోనే ఓ వికెట్ కోల్పోయినా, తర్వాత ఇబ్రాహీం జద్రాన్ (65), సెదికుల్లా అటాల్ (64) అద్భుతంగా ఆడారు. వీరిద్దరి మధ్య 113 పరుగుల భాగస్వామ్యం లభించింది. టీ20ల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు ఇది రెండో అత్యధిక రెండో వికెట్ భాగస్వామ్యం. ఆ క్రమంలో చివరకు ఆఫ్ఘనిస్థాన్ జట్టు 169 పరుగులు చేసింది.

**పాకిస్తాన్ బౌలింగ్ ఎలా ఉందంటే**

ఫహీమ్ అష్రఫ్, సయీమ్ ఆయుబ్ మిడిల్ ఓవర్లలో కట్టుది ట్టంగా బౌలింగ్ చేశారు. అయినా ఆఫ్ఘనిస్థాన్ జట్టు 169 పరుగులు చేసింది. తడిగా ఉన్న పిచ్, డ్యూ కారణంగా ఇది డిఫెండ్ చేయడానికి తక్కువగా అనిపించింది.

**తొలి జట్టులోనే దుమ్ము రేపిన స్పిన్**

పాకిస్తాన్ ఛేజింగ్ ఆరంభించగానే



ఫారూకీ సైమ్ ఆయుబ్‌ను గోల్డెన్ డక్‌కు అవుట్ చేశాడు. తర్వాత షాహిబ్ జాదా ఫర్హాన్ కూడా ఎక్కువ సేపు నిలువలేకపోయాడు. ఇక బరిలోకి వచ్చిన ఫఖర్ జమాన్ ఒక దశలో కొంత హిట్ చేసినా, స్టేడియంలో ఆఫ్ఘన్ శిబిరమే సత్తా చాటింది. ఆ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్లు ఆటను పూర్తిగా మార్చేశారు. రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, మోహమ్మద్ నబీ కలిసి పాకిస్తాన్ బ్యాటింగ్ తీరును కట్టడి చేశారు.

**చివరకు మాత్రం..**

ఆ క్రమంలో నూర్ అహ్మద్ మొదటి బంతికే వికెట్ తీశాడు. నబీ తన అనుభవంతో బంతులను చక్కగా మార్చాడు. రషీద్ తన స్పిన్ గైల్‌తో మిడిల్ ఆర్డర్‌ను కూల్చేశాడు. పాక్ 62/2 స్థితి నుంచి 82/6కు పడిపోయింది. ఆ తర్వాత మొత్తం 7 వికెట్లు 49 పరుగు లకే కోల్పోయారు. చివర్లో హరిస్ రౌఫ్ 34 పరుగులు (16 బంతుల్లో) చేసి కొంత స్టాండ్ ఇచ్చాడు. కానీ అతని ఆట పాకి స్తాన్‌ను గెలుపు దాకా తీసుకెళ్లలేకపోయాడు. దీంతో మొత్తం టీం 151 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ క్రమంలో 18 పరుగుల తేడాతో ఆఫ్ఘాన్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆఫ్ఘనిస్తాన్ మరోసారి ప్రపంచానికి తాము చిన్న జట్టు కాదని నిరూపించింది. ఇదే సమయంలో సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ జట్టుపై నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తూ ట్రోల్ చేస్తున్నారు.




## జూన్ 4 ఘటన మనస్సును గాయపరిచింది

◆ **ఇకపై చాలా బాధ్యతతో ముందుకు సాగుతాం**

◆ **బెంగళూరు తొక్కిసలాటపై మౌనం వీడిన కోహ్లీ**

బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడి యంలో జూన్ 4న జరిగిన విషాద ఘటనపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) స్టార్ విరాట్ కోహ్లీ తొలిసారిగా స్పందించాడు. ఆర్సీబీ టైటిల్ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా రెండు లక్షల మందికి పైగా అభిమానులు స్టేడియం పరిసరాలకు తరలివ చ్చారు. వీరంతా ఒక్కసారిగా స్టేడియంలోకి వెళ్లే ప్రయత్నం చేయడంతో గేట్ వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డ సంగతి తెలిసిందే. ఆర్సీబీ చరిత్రలో ఆనందకర క్షణం కావలసిన వేడుక విషాదంగా మారడం పై కోహ్లీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. "జూన్ 4 సంఘ టన మా మనసును విరిచింది. ఆ రోజు మా జట్టు చరిత్రలో ఆనందభరి తమైన క్షణంగా మిగలాల్సింది, కానీ అది విషాదంగా మారిపోయింది. ప్రాణాలు కోల్పో యిన కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. గాయ పడిన అభిమానుల కోసం నా ఆలోచనలు ఉంటాయి. ఇకపై మరింత జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందు కు సాగుతాం" అని కోహ్లీ ఎమోషనల్‌గా అయ్యాడు. ప్రభుత్వ విచారణ కమిటీ నివేదిక ప్రకారం ఈ తొక్కిస లాటకు కారణం మిస్ కమ్యూనికేషన్ అని తేలింది. సోషల్ మీడియాలో అభిమానులు రావాలంటూ చేసిన పోస్టే ప్రధాన కారణమని అధికారులు తేల్చారు. పోలీసులు కూడా ఆ రోజున తాము తక్కువ సంఖ్యలో ఉండి, గుంపును అదుపు చేయలేకపోయామని అంగీకరించారు. ఈ



ఘటనకు ఆర్సీబీ బాధ్యత వహించాల్సిం దిగా సూచిస్తూ నివేదికలో పేర్కొంది. దీంతో ఆర్సీబీ ఇప్పటికే మరణించిన 11 మంది అభిమానుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే "ఆర్సీబీబీ కేర్స్" అనే ఫౌండేషన్‌ను ప్రారంభించింది. ఈ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో స్టేడియం అధికారులు, క్రీడా సంఘాలు, లీగ్ భాగస్వాములతో కలిసి మెరుగైన గుంపు నిర్వహణ పద్ధతులు రూపొందించనున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. దాదాపు మూడు నెలల అనంతరం ఆర్సీబీ మేనేజ్‌మెంట్ తొక్కిసలాట ఘటనపై స్పందించింది. కేవలం మాటలతో కాకుండా అభిమానుల కుటుంబాలకు అండగా నిలుస్తూ సోషల్ మీడియా ముందుకొచ్చింది. ఆర్సీబీ కేర్స్ స్టార్ట్ చేసి భవిష్యత్‌లో ఎలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకుంటామని మాట ఇచ్చింది. ఐపీఎల్ 2025 విజేతగా నిలిచిన ఆనందం కంటే, అభిమానుల ప్రాణాలు కోల్పోయామన్న బాధే ఆర్సీబీ యాజమాన్యం, ప్లేయర్లలో ఎప్పటికీ మిగిలిపోతుంది.

# అందుకే.. అలా ఏడ్చేశా



'త్రిబాణధారి బార్బరిక్' విడుదల తర్వాత ఆ చిత్ర దర్శకుడు మోహన్ శ్రీవత్స సోషల్ మీడియాలో భావోద్వేగానికి గురైన సంగతి తెలిసిందే. తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదంటూ మీడియా ముందుకువచ్చి చెప్పుతో కొట్టుకున్నారు. తాజాగా ఆ వీడియోపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను చాలా స్ట్రాంగ్ అని తెలిపారు. "నేను ఒకవైపు కుటుంబాన్ని బాధ పెడుతున్నాను. మరోవైపు భావోద్వేగానికి గురై ప్రేక్షకులను ఇబ్బందిపెట్టాను. ఈ విషయంలో చాలా బాధగా ఉంది. ఆడియన్స్‌కు ఈ సినిమా నచ్చకపోవడానికి చాలా కారణాలు ఉండి ఉండొచ్చు. వాళ్లకు కొత్తగా అందించాలనే నేను 'త్రిబాణధారి బార్బరిక్' ప్రయత్నించాను. మలయాళ సినిమాకు దక్కిన ఆదరణ నా చిత్రానికి దక్కకపోయేసరికి తట్టుకోలేకపోయాను. ఎవరూ ఈ సినిమా గురించి చెప్పడం లేదనేది నా ఆవేదన. ఆ బాధలో అలా చెప్పుతో కొట్టుకున్నా. నా వీడియో ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే క్షమించండి" అన్నారు. "సినిమా ఫలితం చూసి ఉదయభాను కూడా గుక్క పెట్టి ఏడ్చింది. ఆమె ఏడుస్తుంటే నేను తట్టుకోలేకపోయాను. నరేశ్ తన షూటింగ్ క్యాన్సిల్ చేసుకొని వచ్చి నన్ను కలిశారు. ఆయన కూడా బాధపడ్డారు. నా వీడియో వైరల్ అయ్యాక విదేశాల్లో వాళ్లు కూడా సినిమా బాగుందని మెసేజ్‌లు చేశారు. ఇక్కడ కనీసం ఎవరూ నా సినిమా గురించి మాట్లాడలేదు. బాగుంది, బాలేదు అని కూడా చెప్పడం లేదు. అందుకే ఎమోషనల్ అయ్యాను. బాలేదు అని చెబితే నేను ఈసారి అలాంటి తప్పులు చేయకుండా సరిచేసుకుంటాను" అని తెలిపారు. 'త్రిబాణధారి బార్బరిక్‌'ను థియేటర్లో చూసి అభిప్రాయాన్ని చెప్పాలని మరోసారి కోరారు.

# ఓటీటీకి వచ్చేస్తున్న కూలి

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'కూలీ' ఆగస్టు 14న థియే టర్లలో విడుదలై మంచి కలెక్షన్లే రాబ ట్టింది. సన్ పిక్చర్స్ నిర్మించిన చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ.500కోట్లు వసూ లు చేసినట్టు అంచనా. వెయ్యి కోట్ల క్లబ్‌పై సినిమా కన్నేసినా.. ఆ స్థాయికి చేరలేదన్నది నిజం. వీక్ రేటింగ్ కార ణంగా చిత్రానికి అనుకున్న కలెక్షన్లు రాలేదు. రజనీకాంత్‌తో పాటు సౌబిన్ షాహిర్, రచితా రామ్ పాత్రలు ప్రేక్షకు లను బాగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాఓటీటీలో ఎప్పుడెప్పుడు స్ట్రీమింగ్ అవుతుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధిం చిన డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈనెల 11నుంచి కూలీచిత్రం స్ట్రీమింగ్ అవుతుందనే టాక్ కోలీవుడ్‌లో జోరుగా వినిపిస్తోంది. నాగార్జున, శ్రుతిహాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, ఆమిర్‌ఖాన్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించిన చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూర్చాడు.




# కిష్కింధపురి.. థ్రిల్లింగ్ స్టోరీ

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కించిన చిత్రం 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. బలమైన భావోద్వేగాలతో నిండిన హారర్ మిస్టరీ కథతో రూపొందిన చిత్రమిది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. 'ఆ రాక్షస శక్తిని ఎవరూ ఆపలేరు.. అని వచ్చే డైలాగులు ఆసక్తికరంగా ఉన్నాయి. దెయ్యం పాత్రను అనుపమ పరమేశ్వరన్ రక్తికట్టించదన్న టాక్ వినిపిస్తోంది. హారర్ థ్రిల్లర్ స్టోరీపై ఆడియన్స్ ఆసక్తిగానే ఉన్నారు. ట్రైలర్ రిలీజ్ సందర్భంగా టీమ్ సినిమాకు సంబంధించిన విషయాలు పంచుకుంది. "ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదని చాలామంది అనుకుంటున్నారు. కానీ, మంచి సినిమా అయితే జనాలు కచ్చితంగా థియేటర్‌కు వస్తారు. అది నేను నమ్ముతాను. మా కిష్కింధపురి అలాంటి చిత్రమే. ఈ సినిమా చూసేటప్పుడు మీకు ఫోన్ కూడా చూడాలనిపించదు. అంత థ్రిల్లింగ్‌గా



ఉంటుంది" అని సాయిశ్రీనివాస్ చెప్పారు. "నాకు హారర్ సినిమాలంటే చాలా ఇష్టం. ఇన్నేళ్ల కెరీర్లో ఈ జానర్లో చేసే అవకాశం రాలేదు. ఈ చిత్రం డబ్బింగ్ కోసం కౌశిక్ నన్ను చాలా కష్టపెట్టారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది. ఇందులో భాగమైనందు కు ఆనందంగా ఉంది.సాయి శ్రీనివాస్‌తో కలిసి రెండోసారి నటించాను. కొన్ని సినిమాలకు నటీనటులు మాత్రమే ముఖ్యం.. కానీ, ఇలాంటి చిత్రాలకు టీమ్ అంతా ముఖ్యమే"నని అనుపమ పరమేశ్వరన్ అన్నారు.




# టీజర్‌కు 'ఆల్కాహాల్' రెడీ

టాలీవుడ్ టాలెంటెడ్ హీరోల్లో అల్లరి నరేష్ ఒకరు. తననుంచి కామెడీ రోల్స్‌తో పాటుగా పెర్ఫామెన్స్ ఓరియెంటెడ్ సినిమాలూ బాగానే వచ్చాయి. ఇపుడు నరేష్‌నుంచి రాబోతున్న మరో ఇంట్రెస్టింగ్ చిత్రమే 'ఆల్కహాల్'. దర్శకుడు మెహర్ తేజ తెరకెక్కించిన సినిమా నుంచి మేకర్స్ ఇప్పుడు టీజర్ కట్ రిలీజ్‌కి రంగం సిద్ధం చేసారు. సినిమా నుంచి కొత్త పోస్టర్‌తో గురువారం టీజర్ విడుదల చేస్తున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. మరి సినిమానుంచి పోస్టర్‌తోపాటు టీజర్ కూడా అంతే ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందనిపిస్తుంది. అల్లరి నరేష్‌తో రుహాణి శర్మ, నిహారిక ఎన్ఎమ్‌లు జోడీ కట్టిన చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తుంటే.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ నిర్మిస్తున్నారు.

# గ్లింప్స్ స్కోర్‌కు ఫ్యాన్స్ ఫిదా

పవన్ కళ్యాణ్ నుంచి రానున్న "ఓజీ"మీద రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఫ్యాన్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన సాలిడ్ యాక్షన్ డ్రామాపట్ల హైప్ ఇపుడు పీక్స్‌లో ఉంది. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి ఏ చిన్న అంశం డిజప్పాయింట్ చేయకుండా మేకర్స్ జాగ్రత్తపడుతున్నారట. ఈ సినిమా నుంచి లేటెస్ట్‌గా వచ్చిన గ్లింప్స్ విషయంలో సాలిడ్ క్రెడిట్‌ని ఫ్యాన్స్ ఒక్కరికే అందిస్తున్నారు. అతనే -మ్యూజిక్ డైరెక్టర్ థమన్. ఇతని విషయంలో అభిమానులు ఫస్ట్‌నుంచీ ఎగ్జైటెడ్‌గానే ఉన్నారు. కానీ లేటెస్ట్‌గా వచ్చిన గ్లింప్స్ స్కోర్ దెబ్బకి థియేటర్స్‌లో నెక్స్ట్ లెవెల్ ఫీస్ట్ అని ఫిక్సైపోయారు. మొత్తానికి థమన్‌కి



స్పెషల్ అప్లాజ్ గ్లింప్స్‌నుంచే వచ్చేసింది. ఇదే మూమెంటం కొనసాగితే..థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఆడియెన్స్‌కి ఫీస్ట్ ఇవ్వడం ఖాయమన్న టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.

# నవంబర్‌నుంచి బోర్డులోకి..

అల్లు అర్జున్ ప్రస్తుతం తమిళ దర్శకుడు అట్లీతో కలిసి సెన్సేషనల్ ప్రాజెక్టను చేస్తున్నాడు. పాన్ వరల్డ్ స్థాయిలో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు అట్లీ. అల్లు అర్జున్ సైతం నెవర్ బిఫోర్ పాత్రలో ప్రేక్షకులను స్టన్ చేయనున్నాడని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. సినిమాలో హీరోయిన్లుగా చాలామంది నటిస్తున్నట్టు చిత్ర వర్గాలు సమాచారం. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ బ్యూటీ దీపికా పదుకొనే ఓ హీరోయిన్ అంటూ మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. కాగా, సినిమా షూటింగ్‌లో దీపిక ఎప్పుడు చేరనుందనే అంశంపై తాజాగా ఓ వార్త వినిపిస్తోంది. నవంబర్‌లో దీపిక ఈ సినిమా బోర్డులోకి రావొచ్చన్నది ఓ అంచనా. సినిమాలో దీపికా పలు యాక్షన్ సీక్వెన్స్‌లు చేయనుందట. మిగతా హీరోయిన్లు ఎవరనే విషయంపై మేకర్స్‌నుంచి ఎలాంటి క్లారిటీ లేదు.

# టైం చూసుకుని వస్తా...

'దేవదాసు' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఇలియానా.. ఆ తర్వాత టాప్ హీరోల సరసన నటించి దక్షిణాదిలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటోన్న ఇలియానా.. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వెండి తెరను మిస్సవుతున్న భావన వ్యక్తం చేసింది. ప్రస్తుతం తల్లిగా సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నట్టు చెబుతూనే.. త్వరలోనే మళ్లీఅలరిస్తానని ప్రకటించింది. "నా ఇద్దరు కుమారుల సంరక్షణ చూసు కుంటూ బిజీగా ఉన్నా. మళ్లీ సినిమాల్లో కనిపించాలన్న ఆతృత ఉంది. మరోసారి అలరించడానికి సిద్ధంగానే ఉన్నా. అభి మానులు నన్ను ఎంత మిస్సవుతున్నారో అర్థం చేసుకోగలను. నటనంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, భిన్నమైన పాత్రలు పోషించడం, సెట్లో ఉండే సందడి, అద్భుతమైన వ్యక్తులతో కలిసి పనిచేయడం అన్నిటినీ మిస్ అవుతున్నా. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్పవారితో వర్క్ చేసే అవకాశం రావడం నా అదృష్టం. మరోసారి ఇండస్ట్రీకి వచ్చి అందరినీ అలరించాలనుంది. కానీ, నా పిల్లల బాధ్యతకు నేను అధిక ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నాను. అందుకే కొన్ని రోజులు ఆగాక మీ ముందుకువస్తా. కానీ, అది ఎప్పుడనే విషయం మాత్రం ఇప్పుడే చెప్పలేను" అంటోంది. "ఏ పని చేసినా దానికి నేను పూర్తిగా న్యాయం చేస్తాను. పూర్తిగా దృష్టిపెడతాను. తిరిగి వచ్చేముందు మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా నన్ను తిరిగి సిద్ధం చేసుకోవాలి. దానికోసం కొంత సమయం పడుతుంది" అంటోంది ఇలియానా.

